జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 11 డిసెంబర్ 2025 పేజీలు : 14





2 లో..

## హక్కుల రక్షణలో పోలీస్ పాత్ర కీలకం

## ఎన్నికల నియమావళికి కట్టుబడి
# పని చేయాలి..

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..**

**నూతనకల్... డిసెంబర్ 10 ప్రజా జ్యోతి:**

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సిబ్బంది నిబంధన మేరకు విధులు నిర్వహించాలని ఎలాంటి ప్రలోభాలకు గురైనా, విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని ఐఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం స్టేజ్ 2 ఆఫీసర్లతో పాటు పోలింగ్ నిర్వహణ సిబ్బందికి...మిగతా 2లో




## సర్పంచ్ ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా జరగాలి: జిల్లా కలెక్టర్

**మొదటి విడత ఎన్నికలకు**

**అన్ని ఏర్పాట్లు పూర్తి**




2 లో..

## పోలింగ్ కేంద్రం
# పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు

**ఆలేరు డిసెంబర్ 10 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సారాజుపేట గ్రామంలో గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు బుధవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత వస్తువులను ఉపయోగించడం పోలింగ్ కేంద్రం ఎంట్రన్స్ లో పూలతో అలంకరణ బయట నుండి బూతు వరకు పచ్చని మొక్కలు కొబ్బరి మట్టలతో అలంకరణ ఏర్పాటు చేయడం వృద్ధులకి వీల్ చైర్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. చిన్నపిల్లల తల్లుల కోసం ప్రత్యేకంగా కుర్చీలు ఏర్పాటు చేయడం లంచు సమయంలో ప్లాస్టిక్ ప్లేట్లకి కాకుండా అరటి ఆకులు లేదా ఎండు విస్తాకులు వాడాలి అన్నారు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ మొదలు పెట్టాలని సూచించారు. ఉదయాన్నే ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం వచ్చే ఓటర్లకి పూల మొక్కలతో స్వాగతం పలికాలి అన్నారు. ఓటర్ల పోలిక కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ భద్రయ్య, పంచాయతీ కార్యదర్శి స్వప్న తదితరులు పాల్గొన్నారు





10 లో..

## జిల్లాలో ఊపందుకున్న ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్‌ల దరఖాస్తులు

జిల్లా కలెక్టర్ చొరవతో 6 రోజుల్లో 6 శాతం నుండి 28% కిచేరుకున్న దరఖాస్తులు
పీఏ పల్లిలో అత్యధికంగా 90% దరఖాస్తులు
అర్హులైన విద్యార్థులందరికీ ప్రిమెట్రిక్ స్కాలర్షిప్ లు వచ్చేందుకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కృషి

## లింగంపల్లిలో కాంగ్రెస్ నేతల దాడిలో బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త మృతి

రాళ్లు కర్రలతో దాడులకు దిగిన వైనం
మరో 15 మందికి తీవ్ర గాయాలు, ఆస్పత్రికి తరలింపు

2 లో..



# లింగంపల్లిలో కాంగ్రెస్ నేతల దాడిలో బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త మృతి

## రాళ్లు కర్రలతో దాడులకు దిగిన వైనం

## మరో 15 మందికి తీవ్ర గాయాలు, ఆస్పత్రికి తరలింపు



**నూతనకల్, డిసెంబర్ 10, ప్రజా జ్యోతి :**

బిఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ కార్యకర్తలు కర్రలు రాళ్లతో దాడి చేయడంతో బిఆర్ఎస్ కార్యకర్త ఉప్పుల మల్లయ్య( 55) మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది.స్థానిక సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మృతుడు యొక్క కోడలు బిఆర్ఎస్ పార్టీ తరపున వార్డు మెంబర్ గా పోటీ చేస్తుంది. కాగా బుధవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగిసింది.దీంతో రాత్రి తమ పార్టీ కి చెందిన కార్యకర్తలకు డబ్బులు మద్యం పంపిణీ చేసి ప్రలోభాలకు గురిచేస్తున్నారని ఒకరిపై ఒకరు ఆరోపించుకున్నారు.

ఈ క్రమంలో ఇరు పార్టీలకు చెందిన నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రతి ఆరోపణలు చేసుకుంటూ తోపులాటలకు దిగారు.ఇరు పార్టీలకు చెందిన నాయకులు వాగ్వాదం చేసుకుంటూ దాడులకు దిగారు. దీంతో కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్లు కర్రలతో బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు దిగడంతో బిఆర్ఎస్ కార్యకర్త ఉప్పుల మల్లయ్య తలపై కర్రలు, రాళ్లు, ఆయుధాలతో దాడి చేశారు. తల పై తగలడంతో తీవ్ర గాయాలు అయ్యి రక్తస్రావం జరిగింది. దీంతో అతడిని హైదరాబాద్ ఆస్పత్రికి తరలిస్తుండగా చనిపోయారు. ఈ దాడుల్లో బిఆర్ఎస్ పార్టీకి చెందిన మండల పార్టీ అధ్యక్షుడు మల్లయ్య తో పాటు మరో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం వీరు సూర్యాపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుడికి భార్య ఒక కూతురు కుమారుడు ఉన్నారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గ్రామాన్ని తమ ఆధీనంలోకి తీసుకొని ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా పహారా కాస్తున్నారు.

# సర్పంచ్ ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా జరగాలి: జిల్లా కలెక్టర్

## మొదటి విడత ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**తుంగతుర్తి, డిసెంబర్ 10, (ప్రజా జ్యోతి)**

జిల్లాలో జరుగుతున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అన్ని అధికార శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం తొలి విడత ఎన్నికలకు సంబంధించి తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో పోలింగ్ నిర్వహణకు అవసరమైన సామాగ్రిని ప్రిసైడింగ్ అధికారులు ఇతర సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు అందజేసి తగు సూచనలు చేశారు. నేటి ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించి మధ్యాహ్నం ఒంటిగంటకు పూర్తి చేయగా రెండు గంటల నుండి కౌంటింగ్ మొదలవుతుందని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో 159 గ్రామపంచాయతీలు ఉండగా 152 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగుతున్నట్లు తెలిపారు.1403 పోలింగ్ కేంద్రాలు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. స్టేజ్ 1కు 52 మంది రిటర్నింగ్ అధికారులు ఉండగా, స్టేజ్ 2 కు 152 మంది రిటర్నింగ్ అధికారులు నియమించినట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి నియమించిన ఒక ఆర్ ఓ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలను బట్టి పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి వార్డుకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈరోజు పోలింగ్ సిబ్బందికి ఎన్నికల పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేసినట్లు తెలిపారు.ప్రతి ఓటరు హక్కును వినియోగించుకునే వాతావరణం ఏర్పడాలని అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన ఏ చిన్న అనుమానం వచ్చినా వెంటనే చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు.పోలింగ్ స్టేషన్ల వద్ద తగిన పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాలు, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత శాఖలకు సూచించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే విధంగా ఎన్నికలు పూర్తిగా సజావుగా జరిగేలా చర్యలు కొనసాగుతాయని అన్నారు.

# ఎన్నికల నియమావళికి కట్టుబడి పని చేయాలి..

(మొదటి పేజీ తరువాయి)

అవగాహన కల్పించి వారికి కేటాయించిన గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. సిబ్బందికి కేటాయించినటువంటి పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల నియమావళి ప్రకారము ఎన్నికల సమయము పూర్తయ్యే వరకు అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, ఎలాంటి ఇబ్బందులకు గురైన ఎన్నికల ప్రత్యేక అధికారులకు సమాచారం అందించాలని,ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశామని, సిసి కెమెరాలతో పాటు ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల విధులకు గైర్హాజరైన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, మండల విద్యాధికారి రాములు నాయక్ పాల్గొన్నారు.

# యాదాద్రి కొండ పై శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం..

**యాదగిరిగుట్ట డిసెంబర్10(ప్రజా జ్యోతి)**



శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి నిత్య కళ్యాణం కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా ఆలయ అర్చకులు నిర్వహించారు నిత్య కళ్యాణం తిలకించేందుకు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

# హక్కుల రక్షణలో పోలీస్ పాత్ర కీలకం

## డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు సభ్యులు ,తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ, ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార కమిషనర్

## మానవ హక్కులు అంటే ప్రతి మనిషికి పుట్టుకతోనే లభించే హక్కులు

**నల్లగొండ డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)**

హక్కులను కాపాడడంలో పోలీస్ పాత్ర కీలకమని,
ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఈరోజు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు హక్కులు మరియు వాటి పరిరక్షణ గురించి, ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ మెంబర్, మరియు ఉమ్మడి రాష్ట్ర మాజీ సమాచార కమిషనర్ వివరించారు. మానవ హక్కులు అంటే ప్రతి మనిషికి పుట్టుకతోనే లభించే హక్కులు. జీవన హక్కు, విద్యా హక్కు, మాట స్వేచ్ఛ, న్యాయం పొందే హక్కు, వివక్షను నిరాకరించే హక్కు వంటి అనేక హక్కులు మొదలైనవి. ఈ హక్కులు రక్షించబడితేనే మనిషి సంపూర్ణ వ్యక్తిత్వంతో ఎదగగలడని, ఇటువంటి హక్కులను కాపాడేటువంటి వ్యవస్థ పోలీస్ వ్యవస్థ. సమాజంలో ఎప్పుడైతే పోలీసు వ్యవస్థ నిష్పక్షపాతంగా పనిచేస్తుందో అప్పుడే మానవుల యొక్క అన్ని హక్కులను కాపాడేందుకు దోహదపడతాయి అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ..విద్యార్థి దశ నుంచి విద్యార్థినీ విద్యార్థినిలు తమ యొక్క హక్కులను ఎలా కాపాడుకోవాలో కళాశాల విద్యార్థినిలకు వివరించడం జరిగింది. కళాశాల గ్రంథాలయ శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ సుంకరి రాజారామ్ మాట్లాడుతూ, ఈ రోజుల్లో అవినీతి 50 శాతం తగ్గిందని, ఇంక రానున్న రోజుల్లో మిగతా 50 శాతం నిర్మూలించే బాధ్యత భారతదేశంలోని యువతపై ఎక్కువగా ఆధారపడి ఉందని, యువత తమ హక్కులను గుర్తించి,వాటిని సాధించే దిశగా పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా వచ్చేసినటువంటి డాక్టర్ యుర్రమాద కృష్ణారెడ్డి మాజీ అర్ టి ఐ మానిటరింగ్ కమిటీ సభ్యులు,సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ, విద్యార్థినిలు జీవితంలో తమ హక్కులను కాపాడుకోవడానికి సమాచార హక్కు చట్టం ఎంతో విలువైనదని,దాని యొక్క ప్రతిఫలాల గురించి విద్యార్థినులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ 4 యూనిట్ల యూనిట్లు మరియు కళాశాల గ్రంథాలయ శాస్త్ర శాఖ ఆధ్వర్యంలో ఈ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ దయానంద్, డాక్టర్ వసంత, చైతన్య సుధ, పుష్పలత గార్లు, గ్రంథాలయ శాఖ అధ్యాపకులు డాక్టర్ సుంకరి రాజారామ్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి మంజుల అధ్యాపకులు డాక్టర్ సాలయ్య డాక్టర్ సునీత, వనజ, అజయ్ కుమార్, రామ్ రెడ్డి, బోగారి రామకృష్ణ సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి, మహిళా అధ్యక్షురాలు యర్ర మాద హేమలత, జిల్లా అధ్యక్షులు బైరు సైదులు గౌడ్ చిత్రం శ్రీనివాస్ తుంగతుర్తి రామకృష్ణ,రాజ్యాధికార సంస్థ యాదగిరి,శివ, మరియు ఎస్ హెచ్ వి ఎస్ అండ్ ఎన్ఎస్వీఎస్ సభ్యులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా పండ్ల పంపిణీ



**గుండాల, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):**

అంతర్జాతీయ మానవ హక్కుల కమిటీ దినోత్సవం సందర్భంగా గుండాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మానవ హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలని ఆహ్వానిస్తూ విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మానవ హక్కుల కమిటీ,యాదాద్రి భువనగిరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సూదగాని హరికృష్ణ గౌడ్,మానవ హక్కుల కమిటీ గుండాల మండల చైర్మన్ సోమనారాయణ,వైస్ చైర్మన్ మోహన్, వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు ఆవుల సురేందర్,మానవ హక్కుల కార్యవర్గ సభ్యుడు అల్వాల్ మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు."ప్రతి విద్యార్థి తన హక్కులు,బాధ్యతలు తెలుసుకుని సమాజానికి సేవ చేయాలి"

# అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

**కోదాడ టౌన్, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):**

కె .ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలో ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల చైతన్య సదస్సులో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్,తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ మానవ హక్కుల గురించి తెలుసుకొని, వాటిని పరిరక్షించడం మన అందరి బాధ్యత అని, ఈ హక్కులకు భంగం కలిగినప్పుడు ప్రతి ఒక్కరూ స్పందించాలని, మానవ హక్కులు జాతి, కుల, మత, వర్ణ, వర్గ, లింగ భేదాలకు అతీతంగా రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి కల్పించబడ్డాయని ఆయన అన్నారు. మానవ హక్కుల వలన ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించడానికి అవకాశం ఉందన్నారు. వివక్ష లేనటువంటి ఈ హక్కులు హింస, క్రూరత్వం లేకుండా జీవించడం, భావ ప్రకటనను కలిగి ఉండడం, మన హక్కులను మనం అనుభవిస్తూ, ఇతర హక్కులకు భంగం కలిగించకుండా ప్రతి ఒక్కరు జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు మానవ హక్కులను స్వేచ్ఛగా అనుభవిస్తూ... ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా సమాజంలోని వారికి తెలియజెప్పాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు "మానవ హక్కులు – సమాజ స్వేచ్ఛ" అనే అంశంపై వ్యాసరచన పోటీ, అదేవిధంగా "మానవ హక్కులు" అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రారంభ ఉపన్యాసాన్ని కళాశాల లైబ్రేరియన్ గుర్రం నాగరాజు చేయగా... ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. యాదగిరి, జి. రవి కిరణ్, ఎస్. గోపికృష్ణ, ఈ. నరసింహారెడ్డి, ఎస్. కె .ముస్తఫా, తిరుపతయ్య, ఎస్. కె ఆరిఫ్, డి. ఎస్.రావు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



# మానవ హక్కుల రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ఎన్ అంజిరెడ్డి భువనగిరి తహసిల్దార్

## నేషనల్ హ్యూమన్ రైట్స్ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ ఎండీ ఇంతియాజ్ అహ్మద్

**భువనగిరి,డిసెంబర్ 10**

(ప్రజాజ్యోతి)భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకొని, ఇతరుల హక్కులను కూడా కాపాడడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భువనగిరి తహసిల్దార్ నెమిలి అంజిరెడ్డి కోరారు.బుధవారం స్థానిక జాగృతి డిగ్రీ అండ్ పిజి కళాశాలలో జరిగిన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.దేశంలోని ప్రతి పౌరునికి వ్యక్తిగత గౌరవం,అభివృద్ధి, స్వేచ్ఛ,మరియు భద్రత అనేవి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులని ఆయన అన్నారు.మానవ హక్కులకు భంగం కలిగితే,ప్రభుత్వ యంత్రాంగం ద్వారా కోర్టుల ద్వారా లేదా మానవ హక్కుల కమిషన్ ద్వారా రక్షణ పొందవచ్చని ఆయన అన్నారు.మన దేశంలో రాష్ట్ర స్థాయిలో,మరియు జాతీయ స్థాయిలో మానవ హక్కుల కమిషన్లు సేవలందిస్తు న్నాయని ఆయన అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కమిషన్ చైర్మన్ ఎం డి ఇంతియాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉపకారవేతనాలు రవాణా సౌకర్యాలు,వ్యక్తిగత భద్రత మొదలగు




హక్కులను పొందుటకు సంబంధిత అధికారులతో పాటు నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కమిషన్ ను సంప్రదించాలని ఆయన కోరారు.బాలల హక్కుల,పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ మాట్లాడుతూ బాలల హక్కులే మానవ హక్కులని, వాటిని పొందుటకు హక్కుల పై అవగాహన పెంచుకోవాలని సూచించారు.జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ సింగనబోయిన మల్లేశం మాట్లాడుతూ రాజ్యాంగం లో తెలిపిన ప్రకారం మానవులకు ప్రాథమిక హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉంటాయని ఆయన అన్నారు.బాధ్యతలు సక్రమంగా నెరవేర్చినప్పుడే హక్కులు పొందగలుగు తామని ఆయన అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయవాదులు సాయి శ్రీనివాస్,రాజశేఖర్ లు మాట్లాడుతూ బాలికలకు, మహిళలకు,దారిద్ర్యరేఖకు దిగువ లో ఉన్న వారికి పిల్లలకు,వృద్ధులకు ఉచితంగా న్యాయ సాయం అందించి హక్కుల రక్షణకు జిల్లాన్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తుందన్నారు.అనంతరం మహాత్మా గాంధీ యునివర్సిటీ పరిధిలో ప్రతిభ కనపరిచిన జాగృతి డిగ్రీ కళాశాల విద్యార్థులకు మెమెంటో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్య క్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మహిపాల్ రెడ్డి నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కమిషన్ జిల్లా కార్యదర్శి ఎం డి ఇస్తియాక్ అహ్మద్,జాగృతి కళాశాల,అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సామాగ్రి, సిబ్బంది

**పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ పటిష్ట బందోబస్తు**

తుంగతుర్తి, డిసెంబర్ 10,(ప్రజా జ్యోతి):

స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరగనున్నది. ఇందులో భాగంగా తుంగతుర్తి మండలంలో మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా గ్రామాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల స్టేషనరీ వారికి కేటాయించిన వాహనాల్లో బుధవారం సాయంత్రం చేరాయి. మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సెక్టోరియల్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రిని చేర్చారు. 24 గ్రామపంచాయతీలలో 218 బూతులు ఏర్పాటు చేయగా ఆరు రూట్లలో ఐదు జోనల్ ఆఫీసర్లు, ఐదుగురు రూట్ ఆఫీసర్లు,260 మంది పిఓ లు, 338 మంది ఓపివో లు, పోలీస్ సిబ్బంది తో పాటు 20 బస్సులు ఆరు తుఫాన్లు కేటాయించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు ఓటర్లు రాజకీయ పార్టీలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని పోలీస్ అధికారులు ప్రజలను కోరారు.



# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పెంకుటిల్లు దగ్ధం**



ఆలేరు డిసెంబర్ 10 ప్రజా జ్యోతి

ఇల్లు పూర్తిగా దగ్ధమైన ఘటన ఆలేరు మున్సిపాలిటీ బహదూర్ పేటలో గ్రామంలో బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం బహదూర్ పేట లోని సంగి నాగమణి ఇంట్లో ఆమె కుమారుడు సంఘీ శివ మంగళవారం రాత్రి ఒక్కడే నిద్రించాడు. అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు బుధవారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇంటికి మంటలు అంటుకున్నాయి. దీంతో ఇల్లు మొత్తం పొగలు వ్యాపించడంతో ఊపిరి ఆడక నిద్ర నుంచి మేల్కొన్న సంఘీ శివ ప్రాణభయంతో బయటికి పరుగులు తీసి అరుపులు కేకలు వేశాడు. దీంతో చుట్టుపక్కల ఉన్నవారు వెంటనే పోలీస్, ఫైర్ స్టేషన్ వారికి సమాచారం ఇచ్చారు. అనంతరం విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిపివేశారు.ఘటనా స్థలానికి యాదగిరిగుట్ట ఫైర్ స్టేషన్ ఫైర్ మెన్ ఎండీ హమీద్ నేతృత్వంలో సిబ్బంది హుటాహుటిన చేరుకున్నారు.

# కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి

ఆలేరు డిసెంబర్ 10 ప్రజా జ్యోతి

స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా దడిగ సత్యనారాయణ కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య పరిశుద్ధ సమస్య లేకుండా చూస్తామన్నారు. ఒక్కసారి ఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. గత పది సంవత్సరాల నుండి చేసిన అభివృద్ధి కనబడుతుంది కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇంతవరకు తట్టెడు మట్టి కూడా పోయ్యకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల స్వామి, మాజీ సర్పంచ్ స్వప్న స్టైలాబ్ రెడ్డి, నాయకులు దడిగే ఐలయ్య, బాయిరపాక ఉప్పలయ్య, అంబాల హరీష్, అంబాల శీను ,బంద్రు శీను, జన్న శీను, దడిగ రాములు, కుమార్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



# కడకంచి మల్లయ్య మృతదేహానికి నివాళులు



ఆలేరు డిసెంబర్ 10 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందన పల్లి గ్రామానికి చెందిన కామ్రేడ్ ధర్మాలు మల్లయ్య వృద్ధాప్యంతో బుధవారం మృతిచెందగా వారి పార్థివ దేహానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు తమ్ముడి రమేష్ పూలమాలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు మొత్తంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అంతట తీవ్రంగా కరువుకోరల్లో చిక్కుకున్న సమయంలో రైతు కూలి సంఘం పేరుతో కరువు కోరల్లో నల్గొండ జిల్లా అనే ఒక బుక్ లెట్ను జిల్లా కమిటీ పేరుతో ప్రింట్ చేస్తే ఆ బుక్కు ఆలేరు స్టేట్ బ్యాంకు ముందు ఏర్పాటుచేసిన సభలో గత 15 సంవత్సరాల క్రితం మల్లయ్య తో ఆవిష్కరించింది గుర్తు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జనార్ధన్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు సీత, రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు కిష్టయ్య ,అంజయ్య, మల్లయ్య ,స్వామి, రమేష్ ,సత్తయ్య, శశిరేఖ, ఉమా మాధవి స్వామి పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ



చలికి వణుకుతున్న పేదలకు దుప్పట్లు పంపిణీ

కోదాడ టౌన్, డిసెంబర్ 10 ( ప్రజా జ్యోతి):

సామాజిక సేవా కార్యక్రమాల్లో విశ్రాంత ఉద్యోగులు ఎల్లవేళలా ముందుంటారని అ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని పలు ప్రాంతాల్లో చలికి వణుకుతున్న నిరుపేదలకు, బిక్షాటన చేసే వారికి కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఉద్యోగ విరమణ తర్వాత కూడా సమాజానికి ఏదో ఒక రూపంలో ఉపయోగపడాలనే సంకల్పంతోనే ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా తీవ్రమైన చలికి వణుకుతున్న నిరుపేదలు, అనాథలను గుర్తించి, వారికి తక్షణ సహాయం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. విశ్రాంత ఉద్యోగులు ఎల్లవేళలా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, బొల్లు రాంబాబు, తిరుపతమ్మ, హాజీ నాయక్,శివాజీ, వీరబాబు, రఘువర ప్రసాద్, వీరారెడ్డి, అహ్మద్, భ్రమరాంబ, విద్యాసాగర్, శోభారాణి,బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# సంఘీ ఎల్లయ్య కుటుంబానికి 10,000 ఆర్థిక సాయం అందజేత



ఆలేరు డిసెంబర్ 10 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని బాదురుపేటలో సంఘీ ఎల్లయ్య ఇల్లు ప్రమాదవశత్తు దగ్ధం కావడంతో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కుటుంబానికి 50 కిలోల బియ్యం ఫౌండేషన్ తరపున అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎజాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, కాంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ సర్సింలు, సిద్ధి మల్లయ్య, బిక్షపతి, సిద్దిరాజు, శ్రీనివాస్ ,లక్ష్మణ్ ,మైసయ్య, శివకుమార్, భాస్కర్ ,నరేష్, సాయినాథ్ పాల్గొన్నారు.

# పంచాయతీ పోలింగ్ కు అంతా సిద్ధం

పిఓలు, ఏపిఓ లు

ఆలేరు డిసెంబర్ 10 ప్రజా జ్యోతి
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు చర్యలు పూర్తయ్యాయి. ఆలేరు మండల మొత్తం 16 గ్రామపంచాయతీలు 140 వార్డులకు గాను 21537 ఓటర్లు ఉన్నారు. బైరం నగరం గ్రామ సర్పంచ్ మరో ఐదు గ్రామాలకు చెందిన 12 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. 15 గ్రామపంచాయతీలు 128 వార్డులకు పోలింగ్ గురువారం జరుగుతుంది. గ్రామ సర్పంచులుగా 49 మంది వార్డు సభ్యులుగా 304 మంది బరిలో ఉన్నారు. ఎన్నిక ల సిబ్బంది
మండల పరిధిలోని 132 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 200 ఓటర్ల లోపల ఉన్న పోలింగ్ కేంద్రాలలో పి ఓ , ఇద్దరు ఏపీవోలు మిగతా కేంద్రాలలో పిఓ ఒక్క ఏపీవోలు నియమించారు. 15 గ్రామాలకు గాను 180 మంది పోలీసులను నియమించారు.7 గ్రామాలలో 60 పోలింగ్ కేంద్రాలను సమస్య ఆత్మక గ్రామాలుగా గుర్తించి అదనంగా ప్రత్యేక పోలీసులను నియమించారు.



# ఎన్ ఆర్ ఎస్ అకాడమీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఐ ఐ టీ రామయ్య

కోదాడ టౌన్, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):
సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ ఐ ఐ టీ %d% మెడికల్ అకాడమీ రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య (ఐ ఐ టీ రామయ్య) బుధవారం హైదరాబాద్ లో ఆవిష్కరించారు. రామయ్య 100 వ పుట్టినరోజు వేడుకల సందర్భంగా అకాడమీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి ఆధ్వర్యంలో యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించి ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చుక్కా రామయ్య మాట్లాడుతూ కోదాడ వంటి ప్రాంతాలలో ఐ ఐ టీ స్థాయిలో విద్యార్థులకు ఉత్తమ బోధన అందిస్తున్నందుకు అకాడమీ యాజమాన్యాన్ని అభినందించారు. అకాడమీ భవిష్యత్తు లో కూడా మంచి ఫలితాలను సాధించాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలు అకాడమీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల్ రావు, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ( జీ వీ), వైస్ ప్రిన్సిపాల్ పీ ఎన్ ఆర్, పీ ఆర్ వో మల్లికార్జున్, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

ఆలేరు డిసెంబర్ 10 ప్రజా జ్యోతి



స్థానిక ఎన్నికలలో ఓటు వేసి ఆశీర్వదించినట్లయితే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అందుకు ఫుట్బాల్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మంత్రి లతా స్వామి అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని తేరాల గ్రామంలో డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటు ఫుట్బాల్ పై వేసినట్లయితే గెలిచిన వెంటనే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు కంచర్ల శ్రీకాంత్, నాయకులు రాములు వెంకటేష్ శ్రీహరి, శ్రీను, కిరణ్ ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు మద్యం ప్రభావానికి లోనుకాక బాధ్యతగా ఓటు వేయాలి



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి)**

పంచాయతీ ఎన్నికల్లో స్వార్థాలకు లోనుకాక నిజమైన ప్రజాహితాన్ని కాపాడే నాయకులను ప్రజలు ఎన్నుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పట్టణ కార్యదర్శి పగడాల శివ కోరారు. భూదాన్ పోచంపల్లిలో శివ మాట్లాడుతూ, మద్యం లేదా డబ్బు ప్రభావంతో ఇచ్చే ఓటు గ్రామాభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది కావడంతో ప్రతి ఓటరు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని పగడాల శివ సూచించారు. గ్రామ సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శకత, బాధ్యతాయుత పాలనకు ప్రాధాన్యం ఇచ్చే అభ్యర్థులకే మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. నిజాయితీగా ప్రజలకు సేవ చేసే నాయకులు ఎదిగితేనే గ్రామాలు ముందుకు సాగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# సర్పంచి అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించండి

**నారాయణపురం(కోడిపుంజుల గూడెం) గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా**

**సర్పంచి అభ్యర్థి అట్టూరి పుష్పావతి నాగేందర్ రెడ్డి.**

**నడిగూడెం,డిసెంబర్ 10 ,ప్రజా జ్యోతి:**

సర్పంచ్ అభ్యర్థిగా నన్ను ఆశీర్వదిస్తే నారాయణపురం (కోడిపుంజులగూడెం)గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా అని సర్పంచ్ అభ్యర్థి అట్టూరి పుష్పావతి నాగేందర్ రెడ్డి అన్నారు. మీ అమూల్యమైన ఓటు బ్యాటు గుర్తు పై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముమ్మర ప్రచారం నిర్వహించారు. గ్రామంలో కులమతాలకు, పార్టీలకు అతీతంగా ఉంటూ అందరి మన్ననలు పొందుతున్నానని అన్నారు. ప్రచారంలో నాతో కలిసి సహకరిస్తున్నందుకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



గ్రామంలో ప్రధాన సమస్యలను ఎజెండాగా తీసుకొని గ్రామ పెద్దలతో చర్చించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతానని అన్నారు. ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలతో పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రచారంలో యువత, గ్రామ పెద్దలు, ప్రజలలో మంచి స్పందన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,మహిళలు,యువకులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా బరి లో యువ నారీ కెరటం

**కేసీఆర్ ఉద్యమస్ఫూర్తితో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా**

**- గాదె రాజేశ్వరి సైదులు**

**మిర్యాలగూడ, డిసెంబర్ 10,( ప్రజాజ్యోతి ):**



మిర్యాలగూడ మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా యువ నారీ కెరటం గాదె రాజేశ్వరి సైదులు ప్రచారంలో



దూసుకుపోతుంది. కూలి చేసుకునే పేద కుటుంబమైనప్పటికీ, కెసిఆర్ ఉద్యమ స్ఫూర్తితో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానంటూ ప్రజాసేవ చేసేందుకు ముందుకు వచ్చింది. గ్రామంలో ఎస్సీ మహిళలకు రిజర్వేషన్ రావడంతో అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి బాట పట్టిస్తానంటూ బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా రంగంలోకి దిగింది రాజేశ్వరి. భర్త సైదులు, గ్రామ మాజీ సర్పంచ్ చౌగాని భిక్షం గౌడ్ ల మద్దతుతో ఇంటింటి తిరుగుతూ గ్రామం లో తాను చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం చేస్తుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్ల, డ్రైనేజిల%వ% ఏర్పాటు చేపడతానని, నూతనంగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తానని, పోటీ పరీక్షలకు వెళ్లే విద్యార్థులకు బస్సు చార్జీలు మొత్తం తామే భరిస్తాం అంటున్నారు. రైతులు కులాల వద్దకు వెళ్లేలా రోడ్లను బాగు చేస్తామని, మహిళలకు పొదుపు సంఘాల ద్వారా లోన్లు ఇప్పించి స్వయం సంపాదన తో ఆర్థికంగా నిలబడేలా పూర్తి సహకారం అందిస్తామన్నారు. గ్రామస్తులకు స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే నిధులను గ్రామ అభివృద్ధి కోసమే ఖర్చు చేసి, అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఒక్కసారి సర్పంచ్గా తనకు అవకాశం కల్పించాలని కోరారు. వారి వెంట మాజీ సర్పంచ్ చౌగాని బిక్షం గౌడ్, పలువురు వార్డ్ అభ్యర్థులు,బి ఆర్ ఎస్ కార్యకర్తలు వున్నారు.

# మంగళి తండా మార్పు గంట మోగించనున్న బాబ్జీ నాయక్ బాండ్‌పేపరుతో భారీ హామీల వెల్లువ

**తండా అభివృద్ధికి బాబ్జీ నాయక్ సంకల్పం%ఱ%**

**బాండ్‌పేపర్‌లో పెద్దల ముందు ప్రతిజ్ఞ**

**మంగళి తండా అభివృద్ధే ధ్యేయం%ఱ% సర్పంచ్ రేసులో**

**బాబ్జీ నాయక్ భారీ హామీల జాబితా**

**గ్రామాభివృద్ధికి తీరికలేని భరోసా బాబ్జీ నాయక్ ప్రకటించిన పలు కీలక హామీలు**

**కోదాడ టౌన్, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని మంగళి తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న ధారావత్ బాబ్జీ నాయక్ గ్రామ ప్రజల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని విస్తృత హామీలను ప్రకటించారు. గ్రామస్తులతో సమావేశమైన ఆయన, ఎన్నికల్లో గెలిపిస్తే చేపట్టబోయే కార్యక్రమాలను బాండ్‌పేపర్‌పై రాసి అందజేయడం చర్చనీయాంశంగా మారింది. గ్రామ అభివృద్ధి కోసం తాను రూపొందించిన సంకల్పాలను ఒక్కొక్కటిగా వివరించిన బాబ్జీ నాయక్ తండాకు ఆధ్యాత్మిక, సామాజిక, విద్య, వ్యవసాయం ప్రతి రంగంలోనూ మార్పు తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. తండాలో ఆధ్యాత్మిక పరిరక్షణకు ప్రాధాన్యంమంగళి తండాలో బొడ్రాయి ప్రతిష్టాపనకు కృషి చేస్తానని, గ్రామ దేవతల గుడులను శాశ్వత నిర్మాణాలతో తీర్చిదిద్దుతానని చెప్పారు. ప్రతీ ఇంటికి శాంతి, గ్రామానికి శోభ కలిగేలా ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టే దిశగా పని చేస్తానని తెలిపారు.

**రైతులకు భరోసా%-%భూమి విరాళం**

రైతుల కోసం తన స్వంత భూమిలోనే రెండు కుంటల భూమిని విరాళంగా ఇచ్చి, సొసైటీ కార్యాలయం మరియు ఎరువుల గొడౌన్ నిర్మిస్తానని బాబ్జీ నాయక్ ప్రకటించారు. రైతులు సౌకర్యవంతంగా విత్తనాలు, ఎరువులు పొందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. అలాగే గ్రామంలో ఇసుక ట్రాక్టర్లపై అమలులో ఉన్న సీనైజీ నియమాన్ని రద్దు చేస్తానని, రైతులకు అనవసర భారం ఉండకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. శుభ్రత పునాది సదుపాయాలపై దృష్టితండా వాడలన్నింటిలో మురికి కాలువలను పూర్తిస్థాయిలో నిర్మిస్తానని, తండా నుంచి ప్రధాన రహదారి వరకు వీధి దీపాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు. తండా స్టేజీ వద్ద వెల్కమ్ ఆర్చును నిర్మిస్తానని అన్నారు. గ్రామస్తుల అవసరాలకు తగిన సేవలుగ్రామంలో శుభకార్యాల కోసం పంచాయతీ ద్వారా ఉచితంగా రెండు టెంట్లు, నాలుగు బేషన్లు, యాభై కుర్చీలు, ఆరు బల్లాలు అందించే విధానాన్ని అమల్లోకి తీసుకువస్తానని తెలిపారు. అదేవిధంగా తండాలో జరిగే పండుగలు, కార్యాక్రమాలకు ఉచితంగా మినరల్ నీటిని సరఫరా చేస్తానని హామీ ఇచ్చారు. ఆడబిడ్డల పెళ్లికి గ్రామ పంచాయతీ తరపున కానుక అందించే పథకాన్ని ప్రారంభిస్తాననిప్రకటించారు. విద్యయువత కోసం ప్రత్యేక చర్యలుతండా విద్యార్థుల కోసం ప్రత్యేక గ్రంథాలయాన్ని నిర్మించి చదువుకు తగిన వాతావరణం కల్పిస్తానని చెప్పారు. యువతకు అవసరమైన పుస్తకాలు, శిక్షణా సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మహిళా సంఘాలకు మద్దతుఐకేపీ కేంద్రానికి సంపూర్ణ సహకారం అందిస్తానని, మహిళల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ పథకాలను అమలు చేస్తానని చెప్పారు. గ్రామ ప్రజల ఆశీర్వాదం ఉంటే మంగళి తండాను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని ధారావత్ బాబ్జీ నాయక్ అన్నారు.



# దామరచర్ల లో బి ఆర్ ఎస్ పార్టీకి భారీ షాక్

## సీనియర్ నాయకులతో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరిక

## పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే ,డి సి సి అధ్యక్షుడు





దామరచర్ల, డిసెంబర్ 10,( ప్రజాజ్యోతి ): స్థానిక సమరం కొనసాగుతున్న వేళ మండల కేంద్రమైన దామరచర్ల లో బి.ఆర్.ఎస్ పార్టీకి భారీ షాక్ ఇస్తూ సీనియర్ నాయకులు పడిగపాటి కోటిరెడ్డి, డి వెంకటేశ్వర్లు గౌడ్ తో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత లు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు కైలాష్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని సామాజిక వర్గాలకు సంక్షేమం అందుతుందన్నారు. ప్రభుత్వానికి మరింత బలం చేకూరేలా స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ పదేళ్లపాటు కాగితాలకే పరిమితమైన అభివృద్ధిని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సరి చేస్తున్నామన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు మంత్రులు,ఎంపీ రఘువీర్ రెడ్డి ల సహకారంతో కృషి చేస్తున్నమన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ప్రజలు మరింత అభివృద్ధి సాధించేందుకు తోడ్పాటు అందించాలన్నారు.

చివరి శ్వాస వరకు పార్టీలోనే ఉంటా -పి కె ఆర్ :- తనకు ఊహ తెలిసిన నాటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగిన తాను, అనివార్య కారణాలవల్ల కన్నతల్లి లాంటి పార్టీని వీడి పొరపాటు చేశానని సీనియర్ నాయకుడు పడిగపాటి కోటిరెడ్డి గద్గద స్వరంతో అన్నారు. తన చివరి శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రజలంతా దామరచర్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేణుక సిరిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, సర్పంచ్ అభ్యర్థి బంటు రేణుక సిరి,మాజీ సర్పంచ్ బంటు కిరణ్, మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి, డీజే మధు, మన్నెం నాగయ్య, కే శ్యాంసుందర్ రెడ్డి, ఎస్ డి ఖాదర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలం వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యాద్గారిపల్లి అభివృద్ధి కోసమే పనిచేస్తా ఓటేసి ఆశీర్వదించండి

## -కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి

**మిర్యాలగూడ,డిసెంబర్ 10,( ప్రజాజ్యోతి ):** యాద్గార్ పల్లి గ్రామ ప్రజలు తనకు ఓటేసి గెలిపిస్తే మిర్యాలగూడ పట్టణంతో సమానమైన అభివృద్ధిని చేసి చూపిస్తానని సిపిఐ, సిపిఎం మిత్రపక్షాలు తోపాటు,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి తో కలిసి గ్రామం లో ఎన్నికల ప్రచారాన్నినిర్వహించారు. గడప గడప తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజాపాలనలో ప్రజలు ఎంత స్వేచ్ఛగా ఉన్నారో అవగాహన కల్పిస్తూ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. గ్రామంలో ప్రజలు, మహిళలు అడుగడుగున సర్పంచ్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డికి బ్రహ్మరథం పడుతూ అభిమానాన్ని చాటుకుంటూ ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎంపీ రఘువీర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానారెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ల సహకారంతో యాద్గార్ పల్లి గ్రామంకు ప్రత్యేకమైన అభివృద్ధి నిధులను తీసుకువచ్చి అద్భుతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. ఇప్పటికే శెట్టిపాలెం నుండి అవంతిపురం వరకు యాద్గార్ పల్లి నుండి 4లైన్ల రోడ్డును నిర్మించడంతోపాటు, మిర్యాలగూడ పట్టణ నుండి గ్రామం వరకు డబల్ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నట్లు వివరించారు. అదేవిధంగా ఉచితంగా వాటర్ ప్లాంట్ల ఏర్పాటు చేసి మంచినీటి ఎద్దడి లేకుండా ప్రజలకు అందిస్తానని తెలిపారు. పెండింగ్లో ఉన్న అన్ని పనులనుపూర్తిచేసేందుకు ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తానన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు తదితరులు ఉన్నారు.



# సర్పంచ్ వార్డు సభ్యులు ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి : జిల్లా ఎన్నికల అధికారి



**గుండాల, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచ్ మరియు వార్డు సభ్యులు ప్రభుత్వం ప్రకటించిన ఎన్నికల నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి వెంకట్ రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని వాసవి ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన అభ్యర్థుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. నామినేషన్ దాఖలు చేసినప్పటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి రూపాయి ఖర్చు నమోదు చేయాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు. ప్రభుత్వం నిర్ణయించిన పరిమితి మేరకే ఎన్నికల ఖర్చు చూపించాలని ఆయన సూచించారు. నియమాలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచ్, వార్డు సభ్యులు తమ సందేహాలు, సూచనలు ఎన్నికల అధికారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో చండీరాణి, వివిధ గ్రామాల సర్పంచ్లు, పోటీదారులు, అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్, వార్డ్ అభ్యర్థులను గెలిపించాలి

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 10, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలంలో టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన మద్దతునిస్తున్న సర్పంచు వార్డు సభ్యులను గెలిపించాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం ఆయన అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. మండల వ్యాప్తంగా కాంగ్రెస్ తప్ప ఇతర పార్టీలతో గ్రామాల వారీగా మద్దతునివ్వడం తీసుకోవడం వంటి ఒప్పందాలు ఆయా గ్రామాల పరిస్థితులను బట్టి జరిగినట్లు తెలిపారు. సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా అంతటి భాగ్యలక్ష్మి, గుడిమల్కాపురం మన్నె ఇంద్రసేనారెడ్డి, కంకణాలగూడెం పాలెం వీరేశ్ గౌడ్, సర్వేల్ నలపరాజు పద్మ స్వామి, లింగం వారి గూడెం కత్తుల జ్యోతి వాసు, గుజ్జా గుమ్మల విజయ బిక్షం, కొత్తగూడెం చెరుకుపల్లి బీరయ్య, జనగాం బెల్లంకొండ నరసింహ గౌడ్, వావిళ్ళపల్లి జక్కర్తి అనిత పాపయ్య, చిల్లాపురం దుబ్బాక రామ నరసయ్య, లచ్చమ్మ గూడెం జొన్నాయి కోడె జగన్, మర్రిబాయ్ తండా కాట్రోతు జగ్రామ్, తూం బాయి తండా కాట్రోతు మోత్యా, బోటి మీది తండా కరంటోత్గోరియా, వెంకమావి తండా పానుగోతు జ్యోతి పాండురంగ నాయక్, ఠాకూర్ తండా కరంతోత్ రమేష్ నాయక్ నాయకులు పోటీ చేస్తున్నారని తెలిపారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ బిజెపికి మద్దతునిస్తున్న గ్రామాలు అల్లం దేవి చెరువు లో సురవి రాజు గౌడ్, చిమిర్యాల లో ఉప్పల రమేష్ గౌడ్, కొర్ర తండాలో కొర్ర బుజ్జి శంకర్ చౌహాన్, మల్లారెడ్డిగూడెంలో ఇండిపెండెంట్ అభ్యర్థి అన్నం మల్లేష్ , రాధా నగర్ తండాలో కరెంటుతో కళావతి, పుట్టపాకలో సిపిఎం అభ్యర్థి మర్రి వసంత నర్సిరెడ్డి లకు బిఆర్ఎస్ పార్టీ మద్దతునిస్తున్నట్లు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తోపాటు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ మండల నాయకులు తదితరులు.



# మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా.. డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు



**కోదాడ టౌన్, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):**

సమాజంలో మానవ హక్కులకు భంగం కలిగితే, హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని తెలంగాణ పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం కోదాడ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి పౌరుడు నైతిక విలువల తో జీవించి మానవ హక్కుల రక్షణలో భాగస్వామి కావాల్సిన అవసరం ఉంది. అప్పుడే సమాజంలో ప్రతి పౌరుడు తమ హక్కులను స్వేచ్ఛగా పొందగలరు. విద్య హక్కు కోసం పిల్లలు ఎదురు చూస్తున్నారు, భద్రత కోసం మహిళలు పోరాడుతున్నారు, సమాన అవకాశాలు, న్యాయం కోసం ఎన్నో కుటుంబాలు ఇంకా ఎదురుచూస్తున్నాయని అన్నారు. ఇండియన్ జస్టిస్ రిపోర్టు 2024 ప్రకారం దేశంలోనే తెలంగాణ రాష్ట్రం పోలిసింగ్ వ్యవస్థలో నంబర్ వన్ స్థానంలో నిలవడం ఇక్కడి పోలీసుల పనితీరుకు నిదర్శనం అన్నారు. రాబోయే రోజుల్లో శాంతి భద్రతల విషయంలో తెలంగాణ పోలీసులు మరింత సమగ్రవంతంగా పనిచేసి రాష్ట్రానికి పేరు తీసుకురావాలి అన్నారు. పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్గా నా విధులు సమగ్రంగా నిర్వహించి పోలీసు వ్యవస్థలో పెను మార్పులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం సమాచార హక్కు వికాస సమితి అధ్యక్షుడు యర్రమాద కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ గా డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లును ప్రభుత్వం నియమించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో వికాస సమితి జిల్లా అధ్యక్షులు శివ, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, సైదులు, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థుల మెస్ బిల్లులు చెల్లించాలంటూ మంత్రి పొన్నం కు వినతి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

**మిర్యాలగూడ, డిసెంబర్ 10,( ప్రజాజ్యోతి ):**

సంక్షేమ హాస్టల్లో చదువుతున్నటువంటి విద్యార్థులకు మెస్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ బుధవారం మంత్రుల నివాస ప్రాంగణంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెస్ బకాయిలు నెలలు గడుస్తున్న విడుదల చేయకపోవడంతో విద్యార్థులకు సరైన పోషకాహారం అందడం లేదని ఎనిమిది నెలల నుంచి బకాయిలు చెల్లించకపోవడం సరి కాదన్నారు. కాస్మెటిక్ చార్జెస్ జూన్,జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన బిల్లులు ట్రెజరీలో సబ్మిట్ చేసి రెండు నెలలకు పైగా అవుతున్నా కూడా ఇప్పటివరకు విద్యార్థుల అకౌంట్లో డబ్బులు పడలేదనీ పార్ట్ టైం వర్కర్లకు 12,196 రూపాయల జీతం ఉంటుంది. వీరికి కూడా



మూడు నెలలకు బడ్జెట్ ఇచ్చిన హెడ్ ఆఫ్ ఎకౌంట్ ఇన్ వ్యాలిడ్ అని వస్తున్నదన్నారు. విద్యా ర్థులను,వర్కర్లను,వార్డెన్లను ఆదుకోవాలని వినతి పత్రంలో కోరారు.

# ప్రాజెక్ట్ నిర్మాణం కోసం వేలాది కార్మికుల,ఇంజనీర్లు ప్రత్యేక కృషి

**ఘనంగా నాగార్జునసాగర్ 70వ శంకుస్థాపన దినోత్సవం**

**ప్రాజెక్ట్ నిర్మాణానికి అంకురార్పణ చేసి 70 ఏళ్లు పూర్తి**

**సాగర్ శంకుస్థాపన వెనుక ఎందరో మహనీయుల కృషి**

**ప్రాజెక్ట్ సూపర్డెంట్ ఇంజనీర్ మల్లికార్జునరావు**

**నాగార్జునసాగర్ డిసెంబర్ 10 ప్రజా జ్యోతి**



భారత ఇంజనీరింగ్ అద్భుతానికి నిలువెత్తు నిదర్శనం నాగార్జునసాగర్ ప్రాజెక్టు కేవలం ప్రాజెక్టు మాత్రమే కాదు ?భారతదేశ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం,లక్షలాది మందికి జీవనాధారంగా నిలిచింది రెండు తెలుగు రాష్ట్రాల వ్యవసాయానికి వెన్నెముకగ నిలిచింది,సాగర్ ప్రాజెక్టు జాతి భవిష్యత్తుకు వేసిన పునాది అని ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మాటలను ప్రాజెక్ట్ సూపర్డెంట్ ఇంజనీర్ మల్లికార్జున రావు గుర్తు చేశారు.బుధవారం



నాగార్జునసాగర్ ప్రాజెక్టు జాతికి అంకితం చేసి 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పైలాన్ కాలనీ మాజీ ప్రధాని నెహ్రూ



శంకుస్థాపన పిల్లర్ వద్ద సాగర్ ప్రాజెక్టు శంకుస్థాపన దినోత్సవ వేడుకలను ప్రాజెక్ట్ అధికారులు ఘనంగా నిర్వహించారు ఈ శంకుస్థాపన వేడుకలకు నాగార్జునసాగర్ సూపర్డెంట్ ఇంజనీర్ మల్లికార్జున రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు,ముందుగా ప్రాజెక్టు శంకుస్థాపన స్తూపం కు పూల మాలలు వేసి శంకుస్థాపన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు,ఆ తరువాత ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ జాఫర్ అలీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు ,ప్రాజెక్ట్ నిర్మాణం లో ప్రాణాలు కోల్పోయిన వారి స్తూపం వద్ద ప్రాజెక్ట్ అధికారులు శ్రద్ధాంజలి ఘటించారు,ఈ సందర్భంగా సూపర్డెంట్ ఇంజనీర్ మల్లికార్జునరావు మాట్లాడుతూ దేశాభివృద్ధికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది నాగార్జున సాగర్ ప్రాజెక్టు కేవలం చరిత్ర తో



కాకుండా,ఇది భవిష్యత్తుకు ఒకమార్గదర్శకం 1955 డిసెంబర్ 10న శంకుస్థాపన చేశారు,ఈ ప్రాజెక్టు 70 ఏళ్ల గ లక్షలాది రైతులు ప్రజల మనలను పొందింది,నందికొండ వద్ద కృష్ణమ్మ ఒడిలో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగింది.అప్పటి ప్రధాని నెహ్రూ పునాది రాయి,ప్రాజెక్ట్ నిర్మాణానికి అంకురార్పణ చేశారు,నేడు రెండు తెలుగు రాష్ట్రాలకు వెలుగునిచ్చే జలధారగా మారింది, కేవలం ఒక ఆనకట్ట కాదు రెండు రాష్ట్రాల వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను బలంగా నిలబెట్టిన గణాంక విజయం,ఏడు దశాబ్దాల పాటు సాగర్ నెరవేర్చిన లక్ష్యాలు ?సాగు,తాగు,విద్యుత్ అవసరాలను తీర్చడంలో సాగర్ ప్రాముఖ్యత స్పష్టమవుతుంది సాగర్ నిర్మాణాన్ని కేవలం ఒక ఇంజనీరింగ్ ప్రాజెక్టుగా చూడలేం,ఇది దేశ ప్రజల సంకల్పం,వేలాది మంది కార్మికుల త్యాగం మరియు ఇంజనీర్ల మేధస్సు కలయికతో రూపుదిద్దుకున్న మహా నిర్మాణం,స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో, సరైన సాంకేతిక పరిజ్ఞానం,భారీ యంత్రాలు అందుబాటులో లేని సమయంలో,కేవలం శ్రమశక్తి,స్థానిక వనరులతో నిర్మించబడిన

ఒక గొప్ప నిర్మాణం నాగార్జునసాగర్ ప్రాజెక్టు అని అన్నారు ఆయన పేర్కొన్నారు.ప్రాజెక్టు ప్రత్యేక రక్షణ దళం పోలీసుల ఆర్ ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణంలో వేలాది మంది కార్మికుల త్యాగాలను స్మరిస్తూ,వారికి ప్రత్యేక నివాళులు తెలుపుతున్నామన్నారు,

ఈ కార్యక్రమంలో డిఈలు శ్రీనివాసరావు, అందులు,ఏ.ఈలు నరసింహమూర్తి,అశోక్, రమేష్,శ్రీకాంత్,సాయి శ్రీ,నాగార్జునసాగర్ బీసీ సంఘం నాయకులు రాందాస్,పట్టణ ఓబిసి అధ్యక్షులు జంగన్న,మాజీ కౌన్సిలర్ రమేష్ జి,కాంగ్రెస్ నాయకులు ముజీబ్,జైరామ్,ఎస్పీఎఫ్ ఎస్ఐ రఘుబాబు,ఏఎస్ఐలు,పుల్లయ్య,మహమూద్, నాగభూషణం,ఎస్పీఎఫ్ సిబ్బంది,ఇరిగేషన్ సిబ్బంది పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అభినవ రాబిన్ హుడ్ పండుగ సాయన్న

## యువత సాయన్నను ఆదర్శంగా తీసుకోవాలి

## – బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్




మిర్యాలగూడ, డిసెంబర్ 10,( ప్రజాజ్యోతి ): పేద ప్రజల కోసం కృషిచేసిన అభినవ రాబిన్ హుడ్ పండుగ సాయన్న ముదిరాజ్ అని,ఆనాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ఒక సరికొత్త బహుజన రాజ్యం స్థాపించడానికి తీవ్ర ప్రయత్నం చేశాడని బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో సాయన్న వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ సాయన్న మహబూబ్ నగర్ జిల్లాలో ఒక సామాన్య ముదిరాజ్ కుటుంబంలో జన్మించాడని, అతను మంచి పరాక్రమవంతుడు,గ్రామీణ క్రీడాల్లో ఆరితేరిన వాడన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడి ఆధిపత్య వర్గాలపై యుద్ధం చేశాడన్నారు. ఆ రోజుల్లో పెత్తందారులు,దేశ్ ముఖ్, కరణం,పటేల్,భూస్వాములు స్వైర విహారం చేస్తూ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తుండగా సాయన్న ఒక దళాన్ని ఏర్పాటు చేసుకొని వారి ఆగడాలకు అడ్డుగా నిలబడ్డారన్నారు. సొంతంగా ఆయుధాలు తయారు చేయడం నేర్చుకున్నాడని అటు పిమ్మటధనవంతులను,భూస్వాములను,సంపన్నుల ఇళ్ల పైన దాడి చేసి గోదాములు పగలగొట్టి ధాన్యం బస్తాలు బయటకు తెచ్చి పేదలకు పంచేవాడని ఆ క్రమంలో పేద ప్రజలకు దేవుడయ్యారని అన్నారు. బడుగు బలహీన వర్గాలు అందరినీ ఏకం చేసి వారిని చైతన్యపరచుటలో విజయం సాధించాడని అన్నారు. ఓర్వలేని కొందరు భూస్వాములు అతనిని బంధీపోటు దారుడని దొంగ అని ముద్ర వేసి చంపేసారన్నారు పండుగ సాయన్న జయంతిని, వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, పండుగ సాయన్న ముదిరాజ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సాయన్న ఆశయ సాధన కొరకు యువత ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్,బీసీ యువజన నాయకులు బంటు సైదులు, భాషం శ్రీనివాస్, రవితేజ,గణేష్,శివ, వంశీ హరి శంకర్,ముని,శివతేజ, రవీందర్, వినయ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉంగరం గుర్తు కు ఓటు వేసి గెలిపించాలి : పారిజాత వెంకటేష్ గౌడ్

### పీపల్ పహాడ్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హామీ

**చౌటుప్పల్, డిసెంబర్ 10 ( ప్రజా జ్యోతి )**

ఉంగరం గుర్తుకు ఓటు వేసి తమను భారీ మెజార్టీతో గెలిపించాలని పీపల్ పహాడ్ బిజెపి%-%బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మునుకుంట్ల పారిజాత వెంకటేష్ గౌడ్ ఓటర్లను కోరారు. బుధవారం ఆమె పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో గడపగడపకు వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. వారి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పారిజాత వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ పీపల్ పహాడ్ అభివృద్ధే మా లక్ష్యం మని గ్రామంలో



పక్కా రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా మెరుగుదల, మురుగు నీటి సమస్యలకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుతో శాశ్వత పరిష్కారం చూపుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలు తన పైన నమ్మకం ఉంచి ఒక అవకాశం ఇస్తే, గ్రామంలో స్పష్టమైన మార్పు కనిపించేలా కృషి చేస్తామన్నారు. పర్యటనలో పలువురు గ్రామస్తులు తమ సమస్యలను వెల్లడించగా, వాటిని ప్రత్యేకంగా గమనించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆమె తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిజెపి%-%బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగాపురంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం వేగం

గుండాల, డిసెంబర్ (ప్రజా జ్యోతి):
గుండాల మండలంలోని గంగాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాళీ మంజుల ఆంజనేయులు ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేశారు. గ్రామ ప్రజలతో సమావేశమై ఆమె మాట్లాడుతూ,“నన్ను గెలిపించండి%ొ% గ్రామాభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తాను” అని హామీ ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ “గ్రామ ఆడబిడ్డల భద్రతకు అండగా ఉంటానుఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి సహాయం అందిస్తానుఆడపిల్ల పుడితే ప్రతి కుటుంబానికి ?5,000 డిపాజిట్10వ తరగతి టాపర్లకు ప్రత్యేక బహుమతులు“మీ ఓటు నా శక్తి%ొ%మీ అభివృద్ధి నా బాధ్యత” అంటూ ప్రజల మద్దతు కోరిన మంజుల,అధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ఈకార్యక్రమంలో ధారా సైదులు,దూదిగాని నాగరాజు,అల్వాల్ వెంకన్న, కాళీ ఆంజనేయులు, అల్వాల్ మహేష్,దయ్యాల పద్మ,చంద్రగిరి విజయ, అల్వాల్ ప్రమీల తదితరులు నాయకులు పాల్గొన్నారు.



## తొగర్రాయిలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే నాయకుడు మదనమోహన్‌రావు

కోదాడ టౌన్, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):
కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో కాంగ్రెస్ పక్షాన ఏకగ్రీవంగా వాతావరణం మారిందని పార్టీ నాయకుడు మదనమోహన్రావు అన్నారు. బుధవారం గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి లిక్కీ గురవమ్మ వెంకటయ్య ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమని స్థానిక ప్రజల నుంచి వస్తున్న స్పందన ఉత్సాహాన్నిచేస్తోందని వ్యాఖ్యానించారు. ప్రతీ ఇంటిని సందర్శిస్తూ అభ్యర్థి ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను



వివరించారని తెలిపారు. తొగర్రాయి గ్రామంలో కాంగ్రెస్ పక్షాన గాలి మారిందని, ప్రజలు అభివృద్ధి వైపు మొగ్గుచూపుతున్నారని ఆయన నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కన్నబోయిన వెంకన్న, తూముల ఏడుకొండలు, పోతురాజు నరసయ్య, మిర్యాల అంజయ్య, పూసపాటి వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పులి సులోచన రావు, బాల బోయిన ధనమూర్తి, బాలబోయిన వేలాద్రి, కనక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

నేడే గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలు

నాంపల్లి తహసీల్దార్ గూగులోత్ దేవా సింగ్ వెల్లడి




నాంపల్లి,డిసెంబర్,10(ప్రజాజ్యోతి):మండలంలో 32 గ్రామపంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులు, 276 వార్డుల ఎన్నికల నిర్వహణకు 585 మంది పోలింగ్ సిబ్బంది ఉన్నట్లు నాంపల్లి తహసీల్దార్ గూగులోత్ దేవాసింగ్, పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో మండలంలోని మహమ్మదాపురం గ్రామంలో నోడల్ అధికారి తహసీల్దార్, నాంపల్లి పట్టణ కేంద్రంలో ఎంపీడీవో రామకృష్ణ శర్మ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు, త్రాగునీరు, అత్యవసర వైద్య సదుపాయం పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రంలో సిబ్బంది ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలని పోలింగ్ అధికారులకు సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీసు బందోబస్తుతో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని, ఎన్నికల నియమ, నిబంధనలు పాటించాలన్నారు. ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మదాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి పెరుమాండ్ల అజయ్ కుమార్,సిబ్బంది ఉన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న కత్తెర గుర్తు

**– సర్పంచ్ అభ్యర్థి మహమ్మద్ యాకూబి ఆలీం**

గుండాల, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):
గుండాల మండలంలోని గంగాపురం గ్రామంలో కత్తెర గుర్తుతో బరిలోకి దిగిన సర్పంచ్ అభ్యర్థి మహమ్మద్ యాకూబి ఆలీం ప్రచారాన్ని ఇంటింటికీ తిరుగుతూ జోరుగా కొనసాగిస్తున్నారు. గ్రామ పెద్దలను, యువతను, మహిళలను కలుసుకుంటూ మాట్లాడుతూ యాకూబి ఆలీం స్పష్టంగా చెప్పారు,“నన్ను గెలిపించండి%ొ% గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తాను. సేవే నా లక్ష్యం!” ఓటర్లను ఉద్దేశించి ఆయన ప్రతిజ్ఞ



చేశారు,‘కత్తెర గుర్తుకు ఓటేయండి%ొ%అత్యధిక మెజార్టీతో గెలిపించండి’ “గ్రామానికి శక్తివంచన లేకుండా సేవ చేస్తాను” ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు మెంబర్ అభ్యర్థులు, బీజేపీ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామ కార్యకర్తలు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


# యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ప్రధాన కార్యాలయంలో ఆలయ ఈఓ దేవస్థాన అనువంశిక ధర్మకర్త సిబ్బందితో ప్రత్యేక సమావేశం.

**స్వామి వారి జోడు సేవలో ఈఓ వెంకట్రావు..**

యాదగిరిగుట్ట, డిసెంబర్ 10(ప్రజా జ్యోతి):ప్రధాన కార్యాలయంలో ఆలయ ఈవో అనువంశిక ధర్మకర్త కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు..సమావేశంలో ప్రచార రథం నిర్వహణ, ప్రయాణ ప్రణాళికలపై సమగ్రంగా సమీక్షించారు.ప్రచార రథం కార్యక్రమాన్ని తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ముఖ్య



ప్రాంతాలకు కూడా విస్తరించాలని నిర్ణయించబడినది. ఈ సందర్భంగా ప్రచార రథం భక్తులకు స్వామివారి చరిత్ర, మహిమలు, దేవస్థాన అభివృద్ధి మరియు రాబోయే కార్యక్రమాలను విస్తృతంగా తెలియజేస్తూ ప్రయాణించనున్నట్లు తెలిపారు.
03 జనవరి 2026న %-% జగ్గయ్యపేట - నోడల్ ఆఫీసర్ గా కె.కృష్ణ, ఏ ఈ ఓ 05 జనవరి 2026న %-% పిడుగూరళ్ -నోడల్ ఆఫీసర్ గా ఎన్.మహేష్ , ఏ ఈ ఓ
ప్రాంతాలకు ప్రచార రథం చేరుకొని స్థానిక భక్తులకు స్వామివారి సన్నిధిని చేరువ చేయడం కోసం ప్రత్యేకంగా స్వామివారి కళ్యాణ



మహోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులకు ఈ కార్యక్రమాలు అత్యంత పవిత్రమైనవిగా, ఆధ్యాత్మికంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభించిన అన్నదాన కేంద్రం భక్తులకు ఇబ్బందులు లేకుండా అత్యుత్తమంగా పనిచేయాలని కార్యనిర్వహణాధికారి అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీ, పండుగ రోజులలో ప్రత్యేక ఏర్పాట్లు, ఆహార నాణ్యత, పరిశుభ్రత, సేవకుల నియామకం వంటి అంశాలపై సమగ్ర చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా సమయపాలనతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.
డౌన్‌హిల్స్ ప్రాంతం, అన్నదాన ప్రాంగణం, పుష్కరిణి, కళ్యాణకట్టా వంటి భక్తులు అధికంగా చేరుకునే ప్రాంతాలలో భద్రతా చర్యలను మరింత కఠినతరం చేయాలని భద్రతా విభాగానికి ఆదేశించారు.

ఈఓ వెంకట్రావు జోడుసేవకు హాజరై, భక్తులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. భక్తుల అభిరుచి, భక్తిశ్రద్ధను అభినందిస్తూ దేవస్థాన సేవల మరింత అభివృద్ధికి కట్టుబడి తెలిపారు.

# గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్‌కు గెలుపు కట్టబెట్టాలి : గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు



**కోదాడ టౌన్, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):**

గ్రామాభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలంటే కాంగ్రెస్ పార్టీకి విజయం తప్పనిసరిగా అవసరమని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఈర్ల సీతారామరెడ్డి అన్నారు. బుధవారం కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో పార్టీ సర్పంచ్ అభ్యర్థి పిడమర్తి జానమ్మ బుచ్చాలుకు మద్దతుగా నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు.గ్రామంలో అనేక సమస్యలు పరిష్కారానికి ఎదురుచూస్తున్నాయని, వాటిని సత్వరం తీర్చగలిగేది కాంగ్రెస్ నాయకత్వమేనని రుజువైందని ఆయన పేర్కొన్నారు. “జన సమస్యలపై కాంగ్రెస్‌కు నిలకడైన పట్టుంది. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పన, గ్రామాభివృద్ధి ఇవన్నీ కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమవుతాయి” అని తెలిపారు.పార్టీ అభ్యర్థి జానమ్మ బుచ్చాలు సాధువృత్తి కలిగిన నాయకురాలని, గ్రామంలో అండగా నిలబడే వ్యక్తి కావడంతో ఆమెను భారీ మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత గ్రామస్తులపై ఉందని సీతారామరెడ్డి అన్నారు.ప్రచారంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి విస్తృత స్థాయిలో మద్దతు లభిస్తోందని పార్టీ నాయకులు తెలిపారు.

# బ్యాట్ గుర్తుకే ఓటేయండి

**సర్వేల్ బిఆర్ఎస్ అభ్యర్థి నలపరాజు పద్మ స్వామి**

**సంస్థాన్ నారాయణపురం,**

డిసెంబర్ 10, (ప్రజాజ్యోతి) : బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామ బిఆర్ఎస్ అభ్యర్థి నలపరాజు పద్మ స్వామి ప్రజలను కోరారు. ఎన్నికల్లో బ్యాట్ గుర్తును నలపరాజు పద్మ స్వామికి అధికారులు కేటాయించారు. దీనితో తనకు కేటాయించిన బ్యాట్ గుర్తు తో పాటు “బ్యాటు” ను పట్టుకొని గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్నారు. గ్రామంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నారు. తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ప్రజలకు నలపరాజు పద్మ స్వామి వివరిస్తున్నారు.




# “అనుభవమే నా బలం దంతూర్ అభివృద్ధే నా లక్ష్యం

సర్పంచ్ అభ్యర్థి బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి)

“అనుభవమే నా బలం%ొ% దంతూర్ గ్రామంఅభివృద్ధే నా లక్ష్యంమని బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మాధవి శ్రీశైలం గౌడ్ అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలం దంతూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో సర్పంచ్‌గా, ఎంపీటీసీగా పనిచేసిన అనుభవంతో గ్రామ అవసరాలు, సమస్యలపై పూర్తి అవగాహన ఉన్నందున మరింత సమర్థంగా అభివృద్ధి పనులు చేపడతానని చెప్పారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా చూస్తానని తెలిపారు. ప్రజలతో నిరంతరం సంబంధం పెట్టుకుని సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం తన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదంతో మరోసారి అవకాశం దక్కితే దంతూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని అత్యధిక మెజార్టీతో ప్రజలు ఆశీర్వదించాలని మాధవి శ్రీశైలం కోరారు.



# సంక్షేమ పథకాలను అందించేలా కృషి చేస్తా: సురుగు గౌరిశ్రీనివాస్ గౌడ్



**చౌటుప్పల్, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామంలోని ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తానని దేవలమ్మ నాగారం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సురుగు గౌరీ%-%శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.బుధవారం ఆమె స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా తిరుగుతూ గ్రామస్తుల నుంచి మద్దతు కోరారు. ప్రతి ఇంటిని సందర్శించి సమస్యలను విన్న తర్వాత, బ్యాటు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సురుగు గౌరీ%-%శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, “మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అధిక నిధులను తీసుకువచ్చి, గ్రామంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తాను. సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు, అర్హులైన వారికి పెన్షన్లు, ఇళ్ల పథకాలు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలను అందించడానికి కృషి చేస్తాను” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హత్య కేసులో నిందితుల రిమాండ్



**నూతనకల్... డిసెంబర్ 10 ప్రజా జ్యోతి :**

మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో 9వ తారీకు రాత్రి జరిగిన ఇరువర్గాల ఘర్షణలో మృతికి కారకులైన ఎనిమిది మందిని నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఏ ఎస్ పి రవీందర్ రెడ్డి తెలిపారు వారు తెలిపిన వివరాల ప్రకారం లింగంపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల మల్లయ్య కోడలు శైలజ నాలుగవ వార్డు నెంబర్ గా పోటీలో ఉండి ప్రచారం నిర్వహించారు ఆమెకు పోటీగా అదే వార్డు నుండి ఆకుల రజిత వర్గానికి చెందిన వారు కూడా వార్డ్ నెంబర్ గా పోటీ చేశారు ఇరువర్గాలు ప్రచార నిమిత్తం ఎదురుపడి జువ్వాడ వెంకటేశ్వరరావు ఇంటి సమీపంలో కాంగ్రెస్ కార్యకర్తలు కర్రలు రాళ్లతో మల్లయ్య పై దాడి చేయడంతో తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం హైదరాబాదులోని వనస్థలిపురంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు వారు తెలిపారు కేసును సమర్ధవంతంగా చేదించిన సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ తుంగతుర్తి సీఐ నరసింహారావు నూతనకల్ ఎస్సై నాగరాజు పోలీస్ స్టేషన్ సిబ్బందిని అడిషనల్ ఎస్పీ అభినందించారు.

# బ్యాట్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించండి... అభివృద్ధి చేస్తా

**సర్పంచ్ అభ్యర్థి ప్రమీల సంతోష్ కుమార్**

**చౌటుప్పల్, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):**

కొయ్యలగూడెం గ్రామ అభివృద్ధి కోసం తాను కట్టుబడి ఉన్నానని, గ్రామ ప్రజలు ఆశీర్వదించి బ్యాటు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే ప్రభుత్వ నిధులను తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాచర్ల ప్రమీల సంతోష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో నిలిచిపోయిన పనులను పూర్తి చేయడం నా తొలి బాధ్యత. మిగిలి ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, తాగునీటి సమస్య ఒక్కటిని వదలకుండా పరిష్కరిస్తా" అని చెప్పారు. అర్హులైన వారికి పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు తాను ముందుండి పాటుపడతానని స్పష్టం చేశారు. అధికారులతో



సమన్వయం చేస్తూ గ్రామ అభివృద్ధిని వేగవంతం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రమీల సంతోష్ కుమార్ తెలిపారు. ప్రజలు మరోసారి నమ్మకం ఉంచి అవకాశం ఇస్తే గ్రామ పటంలో మార్పు కనిపించేలా పనిచేస్తానని మాట ఇచ్చారు. ఈ కా ర్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లాలో ఊపందుకున్న ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ ల దరఖాస్తులు

**జిల్లా కలెక్టర్ చొరవతో 6 రోజుల్లో 6 శాతం నుండి 28% కిచేరుకున్న దరఖాస్తులు**

**పీఏ పల్లిలో అత్యధికంగా 90% దరఖాస్తులు**

**అర్హులైన విద్యార్థులందరికీ ప్రిమెట్రిక్ స్కాలర్షిప్ లు వచ్చేందుకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కృషి**

నల్గొండ డిసెంబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాలోని పేద విద్యార్థులు ఉపకార వేతనాలు పొందేందుకుగాను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. జిల్లాలో మండలాల వారిగా 13,194 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాల్సి ఉండగా, గత వారం వరకు కేవలం 6% మాత్రమే ఉన్న ఉపకార వేతనాల దరఖాస్తులు 6 రోజుల్లో 28 శాతానికి పెరిగాయి. ఇందుకు జిల్లా కలెక్టర్ వారంలో రెండుసార్లు ఉపకార వేతనాలపై విద్యాశాఖ అధికారులు, సంక్షేమ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించి దరఖాస్తుల అప్ లోడ్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. ప్రత్యేకించి పీఏ పల్లి మండలంలో 90 శాతం దరఖాస్తుల స్వీకరణను పూర్తి చేసి ముందు వరుసలో నిలిచింది. అనంతరం తిరుమలగిరి సాగర్, ఇతర మండలాలు దరఖాస్తుల స్వీకరణ లో ముందున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో పేద వర్గాల నుంచి వచ్చిన విద్యార్థులు ఉంటారని, అందువల్ల వారందరూ ఉపకార వేతనాలు పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి హెడ్మాస్టర్లు విద్యార్థులతో బ్యాంకు ఖాతాలు ప్రారంభించి కులము ధ్రువపత్రాలు ఇతర ధ్రువ పత్రాలతో ఉపకార వేతనాలకు దరఖాస్తు చేయించాలన్నారు. ఇందుకు గాను విద్యాశాఖ అధికారులు బ్యాంకు అధికారులు, రెవెన్యూ, సంక్షేమ అధికారులతో సమన్వయం చేసుకుని త్వరితగతన ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకునేలా చూడాల్సిన బాధ్యత ఉందని ,సాధ్యమైనంత త్వరగా నూటికి నూరు శాతం ఉపకార వేతనాలు పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 13194 గాను, 3711 మంది విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకున్నారని, తక్కిన వారి చేత దరఖాస్తులను సమర్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె ప్రకటనలో కోరారు.ఇం దుకు విద్యాశాఖ అధికారుల తో పాటు, సంక్షేమ శాఖ అధికారులు ,బ్యాంక్ అధికారులు సహకరించాలని, తహసిల్దారులు సైతం విద్యార్థులకు అవసరమైన కుల ధ్రువపత్రాలను జాప్యం లేకుండా జారీ చేయాలని చెప్పారు.

# సొంత ఊరు బాగు కోసం అన్నీ వదులుకుని వచ్చా.. ఇక్కడే ఉండి అభివృద్ధి చేస్తా



**ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాలు నమ్మకండి**

**సర్పంచ్ అభ్యర్థి బంటు రేణుక సిరి**

దామరచర్ల, డిసెంబర్ 10,( ప్రజాజ్యోతి ): తమ సొంత ఊరుని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకే తన కెరీర్ ను వదులుకొని వచ్చానని,ఐ దేళ్ల పాటు ఇక్కడే ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసి తన తండ్రి పేరు నిలిపేలా కృషి చేస్తానని ప్రత్యర్థుల తప్పుడు ప్రచారాలు నమ్మవద్దంటూ కోరారు మండల కేంద్రమైన దామరచర్ల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బంటు రేణుక సిరి. బుధవారం స్థానికంగా మాట్లాడుతూ తాను ఎన్నికల్లో గెలిచి వెళ్ళిపోతానంటూ ప్రత్యర్థులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వాటిని గ్రామ ప్రజలు నమ్మొద్దని కోరారు. తన కెరీర్ ను వదులుకొని పేద ప్రజలకు సేవ చేసేందుకే వచ్చానన్నారు. తనకు జన్మనిచ్చిన ఊరు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని నిత్యం కలలుగనే తన తండ్రి ఏసిపి బంటు కిషన్ ఆశయాన్ని నిజం చేసేందుకే వచ్చానన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పైసా గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు పెడతానని, అవసరమైన చోట తమ సొంత డబ్బులు వెచ్చించి పేద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని విద్యావంతు రాలు, యువ నారీ కెరటం బంటు రేణుక సిరి స్పష్టం చేశారు.



స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ అభివృద్ధి, సామాజిక సేవ స్ఫూర్తితో, బాబాయ్, మాజీ సర్పంచ్ బంటు కిరణ్ చేయూతతో గ్రామంలో మౌలిక వసతులు, విద్యార్థులు, నిరుద్యోగుల కోసం లైబ్రరీ ఏర్పాటు చేయటం, ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు స్వయం ఉపాధి మార్గాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. జిల్లాలోనే దామరచర్లను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నరసింహారెడ్డి, పడిగెపాటి కోటిరెడ్డి, డి.వెంకటేశ్వర్లు గౌడ్, కే శ్యాంసుందర్ రెడ్డి, డీజే మధు, ఓర్సు బిక్షం,వేణు యాదవ్, మన్నెం నాగయ్య, ఎస్ డి ఖాదర్ తదితరులున్నారు.

# అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేస్తా : కొండ హారిక

## ఉంగరం గుర్తుపై ఓటు వేసి, గ్రామ సమగ్ర అభివృద్ధి కృషి చేయండి

చౌటుప్పల్ డిసెంబర్ 10 ( ప్రజా జ్యోతి ) దేవలమ్మ నాగారం గ్రామ సర్పంచ్గా అవకాశం ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కొండ హారిక%–%విజయ్కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కలుసుకున్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా హారిక – విజయ్ కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో గ్రామంలో పలు అభివృద్ధి పనులు జరిగినట్లు గుర్తుచేశారు. తాను గతంలో ఉప సర్పంచ్గా పనిచేసిన అనుభవం గ్రామాభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. స్వార్థ రాజకీయాలకు దూరంగా ఉండి ప్రజాసేవకే ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. గ్రామంలోనే నివాసముంటు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించే విధంగా పని చేస్తానని హామీ ఇచ్చారు.

గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా ఉపయోగిస్తానని చెప్పారు.మూల్యమైన ఓటు ఉంగరం గుర్తుపై వేసి భారీ మెజారిటీతో కల్పించాలంటూ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి



భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి)

మండలంలోని 20 గ్రామపంచాయతీలకు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ కోర్ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. పార్టీ నిర్ణయాలను బలపరుస్తూ, సర్పంచ్ సమూహం కూడా అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తల పనితీరును అధిష్ఠానం పర్యవేక్షిస్తోందని, కష్టపడి పార్టీ కోసం శ్రమించిన కార్యకర్తలకు భవిష్యత్తులో అవకాశాలు కల్పించబడతాయని నాయకులు తెలిపారు. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా పనిచేసే వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ కోర్ కమిటీ నాయకులు తడక వెంకటేశం, పాక మల్లేష్ యాదవ్, సామ మధుసూదన్ రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, పడమటి భూపాల్ రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి
ఇబ్రాహీం పేటలో ఎన్నికల ప్రచారం
హాలియా,డిసెంబర్10(ప్రజా జ్యోతి)

గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా బుధవారం అనుముల మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రతి గ్రామంలో 100 నుండి 150 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిన ఘనత తమ పార్టీకే దక్కుతుందని పేర్కొన్నారు.గత 2004లో రైతులకు ఉచిత విద్యుత్ అందించి రైతు కళ్ళల్లో ఆనందం చూసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని తెలిపారు.వీటితోపాటు గ్రామాల్లో సిసి రహదారులు సిసి డ్రైనేజీలు ఓవర్ హెడ్ ట్యాంకులు గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అంతర్గత రహదారులు నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలదే అన్నారు.గడచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రకటించి నెరవేర్చిందని వచ్చే మూడేళ్లలో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఈనెల 14న జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్,వార్డు అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి,సర్పంచ్ అభ్యర్థి ఎడవల్లి వంశీకృష్ణ,గ్రామ కమిటీ అధ్యక్షుడు సైదాచారి,ఎండి అక్బర్, నల్లబోతు వెంకటయ్య,చాపల పెద్ద వెంకన్న,ఎండి అన్వర్,గోపిశెట్టి శేఖర్,అనుముల మహేష్,చినాల రవి,కందుల శ్రావణ్,రేఖ ఎల్లయ్య పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్నికల పోలింగ్ సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ ఎలాంటి లోపాలు లేకుండా ఎన్నికలు నిర్వహించాలి

## ప్రతి ఓటరు తన ఓటు హక్కు వినియోగించినందుకు యంత్రాంగం నిష్పక్షపాతంగా పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

## గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కొర్ర లక్ష్మి తో కలిసి నార్కట్పల్లి మండల కేంద్రంలోని శబరి ఫంక్షన్ హాల్లో ఎన్నికల డిస్ట్రిబ్యూట్, రిసెప్షన్ కేంద్రాన్ని పరిశీలనా



నల్గొండ డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

: గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ప్రతి దశలోనూ జాగ్రత్తలు పాటిస్తూ ఎలాంటి లోపాలు లేకుండా ఎన్నికలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అన్నారు. బుధవారం ఆమె గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కొర్ర లక్ష్మి తో కలిసి నార్కట్పల్లి మండల కేంద్రంలోని శబరి ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీ ఎన్నికల డిస్ట్రిబ్యూట్, రిసెప్షన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు, స్టేషనరీ కిట్లు, పోలింగ్ సిబ్బంది నమోదు, సామాగ్రి పంపిణీ, భద్రత చర్యలు, ట్రాన్స్పోర్ట్, కమ్యూనికేషన్ సదుపాయాలు తదితర అంశాలను ఎన్నికల పరిశీలకురాలు, జిల్లా పరిశీలించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, స్టేషనర్ కిట్లు జాగ్రత్తగా చెక్ చేసుకుని ఒకటికి రెండుసార్లు చూసుకొని, గందరగోళం లేకుండా ఎలాంటి సమస్యలు రాకుండా చెక్ చేసుకోవాలని పోలింగ్ సిబ్బందికి సూచించారు. హెల్ప్ డేస్కులు మరింత అందుబాటులో ఉండాలని, వాహనాలను, రూట్ మ్యాప్ అన్ని ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని, ఎక్కడైనా రహదారి సమస్యలు ఉంటే వెంటనే ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. గ్రామ పంచాయతీ ఎన్నికల పరిస్థితిని ఎప్పటికప్పుడు సీసీటీవీ ల ద్వారా 24 గంటలు పర్యవేక్షణ చేయాలని, వాహనాలు కదలికలు, ఆలస్యం లేకుండా ట్రాన్స్పోర్ట్ ప్లానింగ్ ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో అపరిచిత వ్యక్తుల కనిపిస్తే అదుపులోకి తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా పోలీసులు భద్రత కల్పించాలన్నారు. పోలింగ్ బూతులో ఏజెంట్ల ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని, తర్వాత ఓటింగ్ ప్రారంభించాలని చెప్పారు.ఉదయం 7 గంటల నుంచి ఒంటిగంట వరకు ఓటింగ్ విధానం కొనసాగుతుందని ఒంటిగంటలోపు 100 మీటర్ల పరిధిలో ఓటు వేయడానికి వచ్చిన వారికి టోకెన్ జారీచేసి ఓటు వేసే విధంగా చూడాలన్నారు. కౌంటింగ్ కు ముందుగా వార్డు మెంబర్స్ కౌంట్ చేసిన తర్వాత సర్పంచి బ్యాలెట్ పేపర్ లెక్కించాలని, 25 ఓట్లను ఒక బండిల్స్ చేసి ఓట్లు లెక్కింపు చేయాలన్నారు. లెక్కించిన ఓట్ల శాతాన్ని ప్రతి రెండు గంటలకు ఒకసారి టీ- పోల్లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి ఓటరు తన ఓటు హక్కు వినియోగించినందుకు యంత్రాంగం నిష్పక్షపాతంగా పనిచేయాలని, ప్రతి అధికారి తన బాధ్యత నిబద్ధతగా నిర్వహిస్తే ఎన్నికలు సజావుగా సాగుతాయని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ వెంకటేష్ ఎంపీడీవో ఉమేష్ ,తదితరులు ఉన్నారు.





# పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

రామన్నపేట డిసెంబర్ 10 ప్రజా జ్యోతి
రామన్నపేట మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పట్టణ కేంద్రంలోని 1,2,3 వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించిన సీపిఐ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గరికె సత్యనారాయణ.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ,



సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోదాస్ పృథ్వీరాజ్ వనం చంద్రశేఖర్, సాల్వేరు అశోక్, మహమ్మద్ నాసర్, బొడ్డు సాలయ్య, మొహమ్మద్ అక్రం, గోదాసు శ్రీమన్నారాయణ, కొమ్ము నాగరాజు, ఆముద లక్ష్మణ్, గొలుసుల ప్రసాద్, కోట సుధాకర్, సింగరాజు యశ్వంత్, బుర్రి రవీందర్, మొహమ్మద్ అజార్, రాపోలు ఉపేందర్, కొమ్ము రామస్వామి, శేఖర్, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, బాలగోని మల్లయ్య, వీరమల్ల వెంకటయ్య, ఊట్కూరి భగవంతు, గంగాపురం యాదయ్య, సిహెచ్ మల్లేష్, పుట్కూరి కృష్ణ, రమేష్, ఐలాపురం నరసింహ, ఊటుకూరు శంకర్, పల్లె మల్లేష్, గంగాపురం నవీన్, ఊట్కూరి శివ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

రామన్నపేట,డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)



మండలంలోని నీర్నాముల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రామ్ శివకుమార్ సునీత దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయనను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు.

## ఓటేసి గెలిపించండి మీరు కన్న కలలను నిజం చేసే బాధ్యత నాది పైళ్ల చందన వెంకట్ రెడ్డి

రామన్నపేట డిసెంబర్ 10 ప్రజా జ్యోతి
ఇస్కిల్ల గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పైళ్ల చందన వెంకటరెడ్డి బుధవారం నాడు 8వ వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి ఆశీర్వాదం కోరారు.తనను సర్పంచ్‌గా ఎన్నుకుంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులో ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. "మహిళలకు, యువతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అందేలా కృషి చేస్తాను. అభివృద్ధికి ఒక అవకాశం ఇవ్వండి," అని ఆమె ఓటర్లను కోరారు.



# కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీలో కలకలం

## సీనియర్ నేతలు గణం అంజయ్య, గూదే మల్లేష్ ల సస్పెండ్

## పలు పార్టీలు మారి వచ్చిన వారు మమ్మల్ని సస్పెండ్ చేస్తారా

సంస్థాన్ నారాయణపురం,

డిసెంబర్ 10, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం, కొత్తగూడెం గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు గణం అంజయ్య, గూదే మల్లేష్, రాచకొండ శ్రీనివాస్, బర్ల నరసింహలను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కరెంటు శ్రీనివాస్ నాయక్ సోషల్ మీడియాలో ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులుగా సీనియర్ నేత గూదే మల్లేష్ యాదవ్, బాలగోని మల్లేష్ గౌడ్ లు పోటీపడి నామినేషన్లు వేశారు. ఇద్దరి మధ్య పోటీ నెలకొవడంతో చివరకు మండల కాంగ్రెస్ పార్టీ బాలగోని మల్లేష్ గౌడ్నే అభ్యర్థిగా ప్రకటించింది. గ్రామంలో సీనియర్ నాయకులుగా పనిచేస్తున్న గూదే మల్లేష్ తో పాటు గణం అంజయ్య, రాచకొండ శ్రీనివాస్, బర్ల నరసింహలను సస్పెండ్ చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీను నాయక్ ప్రకటించారు.

**పార్టీలు మారిన వాళ్లు మాకు నీతులు చెబుతారా..?**

మునుగోడు ఉప ఎన్నికల తో పాటు పలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పనిచేయని వారికి కొత్తగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి బాలగోని మల్లేష ను ప్రకటించారని సీనియర్ నేత గణం అంజయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనితో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రెండు గ్రూపులుగా చీలిపోయారు. నిజమైన కార్యకర్త గూదే మల్లేష్, సీనియర్ నేతలు గణం అంజయ్య ,రాచకొండ శ్రీనివాస్ బర్ల నరసింహలను సస్పెండ్ ఎలా చేస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీను నాయక్ ను నిలదీస్తున్నారు. సస్పెండ్ చేసే హక్కు మీకు ఎక్కడిదని మీరు ఎదురు దాడి చేశారు. గతంలో పలు పార్టీలను మారి కాంగ్రెస్ లోకి వచ్చింది మీరే అంటూ గణం అంజయ్య సోషల్ మీడియా ద్వారా విమర్శించారు.

# భయపెట్టి నేరాన్ని అంగీకరింపచేయడం నేరం

-జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్

హుజూర్ నగర్, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):



భయపెట్టి బెదిరించి నేరాన్ని అంగీకరింపజేయడం చట్ట ప్రకారం నేరమని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ తెలిపారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని గ్రీన్ ఉడ్ పాఠశాలలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 నుండి 32 వరకు పౌరులకు ప్రాథమిక హక్కులు లభించాయని వాటికి విఘాతం కలిగించటం శిక్షార్హమన్నారు. జాతి, మత, లింగ వివక్ష లేకుండా ప్రతి ఒక్కరికి సమాన హక్కులు రాజ్యాంగ ద్వారా కల్పించబడ్డాయన్నారు. పౌరులకు లభించిన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినట్లయితే ఆర్టికల్ 226 ద్వారా రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని, ఆర్టికల్ 32 ద్వారా భారత దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి తగిన న్యాయం పొందవచ్చును అన్నారు. 6 నుండి 14 సంవత్సరాల వయసు గల బాల బాలికలందరికీ నిర్బంధ విద్య రాజ్యాంగం ద్వారా లభించిందని, చట్టం ముందు అందరూ సమానులే అని చట్టం ఏ ఒక్కరికి చుట్టం కాదని రాజ్యాంగం ద్వారా స్పష్ట పరచడమైనది అన్నారు. పౌరులందరికీ స్వేచ్ఛ, సమాన హక్కులు ప్రసాదింప చేయబడినప్పటికీ సహేతుకమైన కారణాల చేత కొన్ని సందర్భాలలో ఆంక్షలు విధించడం కూడా జరుగుతుందని అది రాజ్యాంగం ద్వారా సమర్థనీయమేనన్నారు. పౌరులందరికీ సమాన హక్కులు కల్పించినప్పటికీ మహిళల, బాలికల హక్కుల పరిరక్షణ కొరకు వారికి కొన్ని ప్రత్యేక చట్టాలు చేయబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు సైదులు, ఏజీపీ సురేష్ కుమార్, న్యాయవాదులు ఎంఎస్ రాఘవరావు, కుక్కడపు బాలకృష్ణ, నారాయణరెడ్డి, సైదా హుస్సేన్, శంకర్ నాయక్, శ్రీను నాయక్, ఉదారి యాదగిరి, బుడిగ నరేష్, సంధ్యారాణి, పిన్నపురెడ్డి వెంకట్ రెడ్డి, చైర్మన్ ఊర్తు మర్రెడ్డి, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, కోర్టు సూపరింటెండెంట్ సైదా నాయక్, మండల న్యాయ సేవా అధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

-హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు

ఎన్నికల అధికారి చందా శ్రీనివాస్

హుజూర్ నగర్, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):

విధుల పట్ల ప్రతి ఒక్క సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు ఎన్నికల అధికారి చందా శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి దేవి రెడ్డి సుమంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసులు,ఎన్నికల అధికారి చందా శ్రీనివాస్ లు పాల్గొని మాట్లాడారు పోలింగ్ కేంద్రాల్లో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూసుకోవాలని సి సిబ్బందికి సూచనలు చేశారు.కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగేందర్, టిఓటి ఆర్. శ్రీనివాస్, సూపరింటెండెంట్ జోగు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# సర్పంచ్ సిపిఐ(ఎం) అభ్యర్థికి నోటు ఓటు తో ప్రోత్సహిస్తున్న గ్రామ ప్రజలు.

రామన్నపేట డిసెంబర్ 10 ప్రజా జ్యోతి.
రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సిపిఐ(ఎం) పార్టీ సర్పంచ్ అభ్యర్థి బొడ్డుపల్లి వెంకటేశం కు ఎన్నికల ఖర్చు నిమిత్తం నోటు ఇవ్వడంతోపాటు ఓటు



వేసి గెలిపిస్తామని ప్రోత్సహిస్తున్నారు. బుధవారం పలువురు గ్రామస్తులు, ఇతర గ్రామాలలో, పట్టణాలలో ఉద్యోగరీత్యా నివాసముంటున్న పలువురు బొడ్డుపల్లి వెంకటేశంకు నోట్లు అందజేసిన దృశ్యం కనిపించింది. గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉండి వాటి సమస్యలపై నిరంతరం పోటీ చేస్తున్న బొడ్డుపల్లి వెంకటేశం గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాడనడంలో సందేహం లేదని వారి సందర్భంగా పేర్కొన్నారు.

# కత్తెర గుర్తుకు ఓటువేద్దాం గ్రామం అభివృద్ధి చేసుకుందాం



రామన్నపేట డిసెంబర్ 10 ప్రజా జ్యోతి

సిపిఎం పార్టీ బలపరిచిన అధికార కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గంజి భార్గవి భాస్కర్ కత్తెర గుర్తుకు ఓటు వేసి వెల్లంకి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని వాడవాడలా ప్రచారం నిర్వహించారు.ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో అధిక నిధులు, ఇండ్లు, సాగునీరు, సంక్షేమ పథకాలు తీసుకువచ్చి గ్రామం అభివృద్ధి చేస్తానని అన్నారు. కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మేజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

# పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**న్నికలు ప్రశాంత వాతావరణంలో నిస్పక్షపాత నిర్వహణే లక్ష్యంగా పని చేయాలి**

**విజయోత్సవ ఊరేగింపులు, ర్యాలీలకు అనుమతి నిషేధం**

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**

నల్గొండ జిల్లాలో నేడు మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల జరగనున్న నేపథ్యం లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో, నిస్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి పనిచేయాలని జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశించారు. బుధవారం పోలీస్ అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు.ఎన్నికల విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ, క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు, పోలింగ్ కేంద్రాల దగ్గర పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల దగ్గర 163 (బి.యన్.ఎస్.ఎస్)యాక్ట్ అమల్లో ఉంటుందని, పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల లోపల ఎవ్వరినీ రానివ్వకూడదని ఓటు హక్కు వినియోగించుకోనే వారు పోలింగ్ కేంద్రాల కు ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్లు, ఇంక్ బాటిల్స్,ఇతర హాని కలిగించే వస్తువులు తీసుకురాకుండా జాగ్రత్తగా తనిఖీ చేయాలని అన్నారు. ఏదైనా సమస్య వస్తె వెంటనే సంబంధిత అధికారులు సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మొబైల్ రూట్ లలో ఏదైనా ఇన్సిడెంట్ జరిగితే క్షణాలలో రూట్ మొబైల్ టీమ్ లు అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరించగలగాలని అందుకు లోకల్ ఎస్సై, రూట్ మొబైల్ ఇంచార్జి అధికారి కమ్యూనికేషన్ లో ఉంటూ కో ఆర్డినేషన్ చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మొబైల్ రూట్ లను, వాటి పరిధిలో కి వచ్చే గ్రామాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వివరాలను, అక్కడ నియమించిన పోలీస్ అధికారుల వివరాలను పరిశీలించి ఆయా పై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.

# మానవ జీవితానికి ప్రాణవాయువు లాంటివి హక్కులు

మనిషి పుట్టిన క్షణం నుంచే అతడికి సహజంగా కొన్ని హక్కులు సమకూరుతాయి. అవే మానవ హక్కులు. ఇవి ఎవరో ఇచ్చే వరాలు కావు, పాలకుల దయవల్ల లభించిన హక్కులు కావు. ప్రతి మనిషి మనిషిగా జీవించడానికి అవసరమైన స్వేచ్ఛ, గౌరవం, భద్రత, సమానత్వం, అవకాశాలే మానవ హక్కులు. ఇవి లేకపోతే మనిషి జీవితం బానిసత్వంగా మారుతుంది. అందుకే ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కులకు అత్యున్నత స్థానం లభిస్తోందని మానవ హక్కుల న్యాయవాది పి జయప్రకాష్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రపంచ దినోత్సవం పురస్కరించుకొని మాట్లాడారు.మానవ హక్కులు అనగా కేవలం చట్టాల్లో మాత్రమే కనిపించే పదాలు కావు. అవి మనిషి జీవన విధానానికి ప్రాణాధారాలు. జీవించే హక్కు, భావప్రకటన స్వేచ్ఛ, విద్య హక్కు, ఉపాధి హక్కు, ఆరోగ్యం పొందే హక్కు, సమానత్వం, వివక్ష రహిత జీవితం, న్యాయం పొందే హక్కు, సమాచారం తెలుసుకునే హక్కు%-%ఇవన్నీ మానవ హక్కుల పరిధిలోకి వస్తాయి. ఈ హక్కులు జాతి, కులం, మతం, లింగం, భాష, ఆర్థిక స్థితి ఆధారంగా ఎవరికీ తగ్గించలేనివి. ప్రతి మనిషికీ ఇవి సమానంగా వర్తిస్తాయి.

యుద్ధ బీభత్సం నుంచి హక్కుల పుట్టుక

రెండో ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచం మానవ హక్కుల విలువను తీవ్రంగా గ్రహించింది. కోట్ల మందిని బలి తీసుకున్న యుద్ధాలు, అమానుష హింస, వర్ణ వివక్ష, బానిసత్వం వంటి దుర్ఘటనలు మానవత్వాన్ని కలచివేశాయి. ఈ నేపథ్యంలోనే 1948 లో ఐక్యరాజ్యసమితి "సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన"ను ప్రకటించింది. దీని ద్వారా ప్రపంచంలోని ప్రతి మనిషికి కొన్ని మౌలిక హక్కులు అంతర్జాతీయంగా గుర్తింపును పొందాయి. భారతదేశం కూడా అదే స్ఫూర్తితో రాజ్యాంగంలో మౌలిక హక్కులను పొందుపరిచింది. భారత రాజ్యాంగంలోని మూడో భాగం పౌరులకు సమానత్వం, స్వేచ్ఛ, మత స్వేచ్ఛ, దోపిడీ నుండి రక్షణ, రాజ్యాంగ పరిహారాల హక్కు వంటి కీలక హక్కులను తెలియజేస్తుంది.

అమలు కానీ హక్కులకు చట్టాలు ఎందుకు..!

చట్టాలు ఉన్నాయని చెప్పుకుని మానవ హక్కులు సమాజంలో పూర్తిస్థాయిలో అమలవుతున్నాయా అంటే స్పష్టంగా "లేదు" అని చెప్పాల్సిన పరిస్థితి ఉంది. మహిళలపై హింస, బాల కార్మిక వ్యవస్థ, కస్టడీ మరణాలు, రైతుల ఆత్మహత్యలు, దళితులపై దాడులు, గిరిజనుల భూముల లాక్కోవడం, వలస కార్మికుల దోపిడీ, మత విద్వేషాలు, భావప్రకటన స్వేచ్ఛపై ఆంక్షలు%-%ఇవన్నీ నేటికీ మన కళ్ల ముందే జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలే. ఇవన్నీ మానవ హక్కులు ఇంకా పూర్తి స్థాయిలో ప్రజల జీవితాల్లోకి రాలేదనే చేదు నిజాన్ని వెల్లడిస్తాయి.

హక్కులపై అవగాహనే చైతన్యం

మానవ హక్కులను తెలుసుకోవడం ఒక్కటే సరిపోదు. వాటిని సరిగా సద్వినియోగం చేసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. హక్కుల గురించి అవగాహన ఉన్నప్పుడే మనిషి అన్యాయాన్ని ప్రశ్నించగలుగుతాడు. తనపై అన్యాయం జరిగితే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసే హక్కు తనదేనని తెలిసిన వ్యక్తి భయపడడు. సమాచారం పొందే హక్కు గురించి తెలిసిన పౌరుడు ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతినిప్రశ్నించగలుగుతాడు. విద్య హక్కు గురించి అవగాహన ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపిస్తారు. ఈ విధంగా మానవ హక్కుల సద్వినియోగం వ్యక్తిని బలహీనుడిగా కాకుండా ధైర్యవంతుడిగా తయారుచేస్తుంది.

అయితే హక్కుల వినియోగానికి కూడా ఒక హద్దు ఉంటుంది. నా హక్కులు ఇతరుల స్వేచ్ఛకు భంగం కలిగించే స్థాయికి చేరకూడదు. మాట స్వేచ్ఛ పేరుతో ద్వేషాన్ని రెచ్చగొట్టడం, అబద్ధాలను ప్రచారం చేయడం మానవ హక్కుల స్ఫూర్తికి విరుద్ధం. అందుకే హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉంటాయని ప్రతి పౌరుడు గుర్తించాలి. నేను గౌరవంగా జీవించాలంటే, ఇతరులు కూడా గౌరవంగా జీవించే హక్కును గౌరవించాల్సిందే. హక్కులు%-%బాధ్యతలు రెండూ సమతుల్యంగా నడిచినప్పుడే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది.మానవ హక్కుల సద్వినియోగంలో కుటుంబం కీలక పాత్ర పోషిస్తుంది. చిన్ననాటి నుంచే పిల్లలకు సమానత్వం, గౌరవం, సహనం, అహింస, ఇతరుల హక్కులను గౌరవించడం వంటి విలువలు నేర్పాలి. ఆడబిడ్డ, మగబిడ్డ అని తేడా చూపకపోవడం, కులం, మతం పేరుతో వివక్ష చూపకపోవడం, పేదలను చిన్నచూపు చూడకపోవడం%-%ఇవన్నీ ఇంటి నుంచే ప్రారంభమవాలి. అప్పుడే మానవ హక్కులు పుస్తకాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వంలో భాగమవుతాయి.

విద్యా వ్యవస్థ మానవ హక్కుల సద్వినియోగానికి బలమైన పునాది కావాలి. పాఠశాల స్థాయిలోనే రాజ్యాంగ విలువలు, మౌలిక హక్కులు, మౌలిక బాధ్యతలపై అవగాహన కల్పించాలి. విద్యార్థులు చిన్న వయసు నుంచే చట్టం పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యతను పెంపొందించుకుంటే భవిష్యత్తులో వారు చైతన్యవంతమైన పౌరులుగా మారతారు. అప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యం నిజంగా బలపడుతుంది.

మానవ హక్కుల సద్వినియోగంలో న్యాయవ్యవస్థ ముఖ్యమైన రక్షణ కవచంగా పనిచేస్తోంది. ఎవరి మౌలిక హక్కులు ఉల్లంఘించబడితే వారు హైకోర్టులు, సుప్రీంకోర్టులను ఆశ్రయించవచ్చు. పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ల ద్వారా సమాజానికి సంబంధించిన కీలక సమస్యలపై కూడా న్యాయ సహాయం లభిస్తోంది. జాతీయ మానవ హక్కుల కమిషన్, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్లు కూడా ప్రజల హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న సంస్థలే. అయితే ఈ సంస్థల సేవలను సద్వినియోగం చేసుకోవాలంటే ప్రజలకు సరైన అవగాహన ఉండాలి.

హక్కులకు హద్దులు ఉంటాయా..!

మన సమాజంలో ఇప్పటికీ పెద్ద సమస్య ఏమిటంటే, చాలా మందికి తమకు ఎలాంటి హక్కులు ఉన్నాయో కూడా తెలియకపోవడం. 'మనకు హక్కులు ఉంటాయా?' అనే భావనతో జీవించే వారు ఇంకా లక్షల సంఖ్యలో ఉన్నారు. ఈ అజ్ఞానం వల్లనే వారు దోపిడీకి, వేధింపులకు, అన్యాయాలకు బలవుతున్నారు. అందుకే మానవ హక్కులపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం అత్యవసరం.

మహిళల హక్కులు, పిల్లల హక్కులు, కార్మికుల హక్కులు, రైతుల హక్కులు, వినియోగదారుల హక్కులు వంటి అంశాలపై కథనాలు, చర్చలు, ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారం కావాలి. అప్పుడే సాధారణ ప్రజలు కూడా తమ హక్కుల గురించి మాట్లాడే స్థాయికి ఎదుగుతారు.

ప్రభుత్వ శాఖలు కూడా గ్రామస్థాయి వరకు మానవ హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. పోస్టర్లు, కరపత్రాలు, వీధి నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు తమ హక్కుల గురించి తెలియజేయాలి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, గిరిజన ప్రాంతాల్లో చట్ట అవగాహన మరింత తక్కువగా ఉంటుంది. అక్కడ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది.

స్వచ్ఛంద సంస్థలు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు మానవ హక్కుల ప్రచారంలో ముందుండాలి. ఉచిత న్యాయ శిబిరాలు, అవగాహన సదస్సులు, కాలేజీల్లో సెమినార్లు నిర్వహించడం ద్వారా యువతలో చైతన్యం కలిగించాలి. యువత చైతన్యవంతమైతే సమాజం వేగంగా మారుతుంది.

మహిళా విషయంలో మానవ హక్కుల అవగాహన అత్యంత కీలకం. గృహ హింస చట్టం, వరకట్న నిరోధక చట్టం, లైంగిక వేధింపుల నిరోధక చట్టం, ఆస్తి హక్కులపై సరైన అవగాహన ఉంటే మహిళలు తమ హక్కులను ధైర్యంగా వినియోగించగలుగుతారు. అలాగే పిల్లల విషయంలో కూడా బాల కార్మిక వ్యవస్థ నేరమని, చిన్నారులపై హింస శిక్షార్హమని, పిల్లలకు విద్య హక్కు ఉందని సమాజం మొత్తం తెలుసుకోవాలి.

మానవ జీవితానికి ప్రాణం వాయు లాంటివి హక్కులు

మానవ హక్కులు కేవలం వ్యక్తిగత సమస్యగా మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యతగా చూడాల్సిన అవసరం ఉంది. ఒక వ్యక్తి హక్కులు ఉల్లంఘించబడితే అది చివరికి మొత్తం సమాజంపై ప్రభావం చూపుతుంది. అందుకే ఎవరి హక్కులుఉల్లంఘించబడుతున్నా అది మనకే జరిగిందన్న భావనతో స్పందించే స్థితికి సమాజం ఎదగాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం నిలబడుతుంది.

మానవ హక్కులు మనిషి జీవితానికి ప్రాణవాయువులాంటివి. వాటిని తెలుసుకోవడం, సద్వినియోగం చేసుకోవడం, ఇతరుల హక్కులను గౌరవించడం ప్రతి పౌరుడి కర్తవ్యంగా మారాలి. మానవ హక్కులపై అవగాహన లేకపోతే ఎంత బలమైన చట్టాలు ఉన్నా అవి ప్రజల జీవితాలను మార్చలేవు. హక్కుల గురించి తెలిసిన పౌరుడే అన్యాయానికి ఎదురు నిలబడగలడు. చైతన్యవంతమైన పౌరుడే సమాజంలో మార్పును తీసుకురాగలడు.